సీరియల్

సుంచోంగ్ డైరీ

రచన: రోమన్‌కిమ్

అనువాదం: శ్రీ కొడవటిగంటి

7

నేను యమోతో బేరి వారం అయిందో లేదో, మర్నాడు రాత్రి పదింటికి హోబయకమ్మని ఆఫీసునుంచి టెలిగ్రాం వచ్చింది. నేను టైముకు సరిగా మయనాచీ భవనం ఎనిమిదో అంతస్తు చేరేసరికి జనరల్ కిమ్, అరిసుయే, ఓహోదెరా తనకా, సోయ్, యమమోకా, కర్నల్ హాయిషీ, కోతనీ, లెఫ్టినెంట్ కర్నల్ యమసకీ సమావేశమై ఉన్నారు. కవబే నాకేసి పరీక్షగా చూసి, "వెంటనే గడ్డం చేసుకో" అని కిరిచాడు.

కోతనీ నన్ను చెయ్యి పట్టుకుని పక్కగదికి తీసుకుపోయాడు. ఎలక్ట్రిక్ రేజర్ ఎట్లా ఉపయోగిస్తారో అతను నాకు చూపాడు. రేజరు గుర్రుమని కళ్ళుచేసింది. కోతనీ నా చెంపలు తడిపి, తల ఆడిస్తూ, ఇప్పుడు చూడు ముచ్చటగా ఉన్నావు! అన్నాడు.

మమ్మల్ని "మాక్"కూ, అమెరికన్ సైనికశాఖల అగ్రనాయకులకూ పరిచయం చెయ్యబోతున్నారని తెలిసింది. మేమూ చేసిన పనికి తృప్తిపడ్డట్టు తెలియజేయటానికి "మాక్" మమ్మల్ని చూడగోరాడు.

వాళ్ళంతా ఉన్నగదికి నేను తిరిగి వస్తూనే అక్కడ ఒక ముసలాణ్ణి చూశాను. ఆయన పొట్టిగా ఉన్నాడు మీసాలకు రంగు వేసుకొని పాతికాఅపు కోటు ఒకటి తొడిగాడు. ఆయన వైద్యశాఖకు లెఫ్టినెంట్ జనరల్‌గా ఉన్న ప్రొఫెసర్ ఇషియ్, ఇ-బాంబు కనిపెట్టిన మహనీయుడు. తన చుట్టూ కూగిన జనరల్‌లకు ఆర్కిడ్ పువ్వుల పెంపకం గురించి ఉపన్యాసం ఇస్తున్నాడు.

జపానీ ఆఫీసర్లు క్రిమిప్రయోగాలు చేసిన నేరానికిగాను విచారణ ఆరంభమయే తరుణంలో మశాస్త్రర్ ఇషియ్‌ని ధానాడనీ కోతనీ నాకు రహస్యంగా చెప్పాడు. త్వరలోనే ఇషియ్‌ని అమెరికా పంపుతారట; ఆయన వాషింగ్టన్ సమీపంలో ఉన్న కాంప్ డీట్రిక్ వద్ద వూల్‌పట్ లెబొరేటరీలో పని ప్రారంభిస్తాడట.

మమ్మల్ని ఇన్సురెన్స్ కంపెనీ భవనానికి తీసుకుపోవటానికి మేజర్ ఇరియే వచ్చాడు. ఈయన అమెరికన్ జపానీయుడు. మేము లిఫ్ట్‌లో ఏడో అంతస్తును చేరేసరికి మేజర్‌జనరల్ హ్విట్నీ- మాక్‌కు అడ్జుటెంట్ జనరల్‌గా పనిచేసే కర్నల్ బాంకర్ మాకోసం కనిపెట్టుకొని ఉన్నారు. మేము రాగానే బాంకర్ సుప్రీమ్ కమాండర్ ఆఫీసులోకి వెళ్ళిపోయాడు. హ్విట్నీ కవబేకు షేక్‌హాండ్ ఇచ్చి పరిచయాలు ఎలా జరగాలో చెప్పటానికి కాబోలు, అవతలికి తీసుకుపోయాడు. వారిద్దరికీ ఇరవై దుబాసి.

మాకు మనిలా చుట్టులిచ్చారు. అవి పగం కాలిన సమయానికి "కర్నల్ గుడ్" తలపుతెరుచుకునివచ్చి బాంకర్ మమ్మల్ని లోపలికి రమ్మని పిలిచేశాడు. మేము కవబే ఒక బ్రహ్మాండమైన ఆఫీసుగదిలో ప్రవేశించి అందులోనుంచి సుప్రీమ్ కమాండర్ గారు చుట్టలు కాల్చుకునే గదిలోకి వెళ్లాం. ఆ గదికూడా బ్రహ్మాండంగానే ఉంది.

చలికుంటు ముందు, మెరుపు చర్మాలు కప్పిన కుర్చీలలో ఇద్దరు వ్యక్తులు కూచుని ఉండి, మా పరామర్శకు జవాబుగాలేచి తలలు ఆడించారు మెజార్ తెరుచుకున్న మెడగల షర్ట్ ధరించాడు. దాని కాలర్‌మీద అయిదు చిన్న నక్షత్రాలున్నాయి. ఆయన ఫోటోలలో కాలుస్తూ కనిపించే పైపుబదులు, బంగారు బుర్రా నల్ల వెదురు గొట్టముగల జపానీపైప్ పళ్ళ సందున పెట్టాడు మాతో సౌహార్దం ప్రకటించటానికై ఉంటుంది ఆయన ప్రక్కన నాలుగు నక్షత్రాలు ధరించిన జనరల్ ఒకాయన నిలబడి ఉన్నాడు. ఆయన నడుము, పెదవులూ పొడుచుకొచ్చాయి. ఆయనకు గుప్పెడు చెవులున్నాయి. అవి రైళ్ళకూళాల చెవులలాగా తలకి రెండువైపులా ఉన్నాయి. ఆయన బ్రాడ్లీ.

కిటికీ సమీపాన సీనియర్ ఆఫీసర్లు, సాధారణ పౌరులూ కొందరున్నారు పొట్టిగా, లావుగా కాకి దుస్తులు ధరించి ఉన్న ఒక వ్యక్తి ప్రక్కనే తీసుకోవాలో బాగా తెలుసు. [illegible] మన్యాదలప్రకారం వెళ్ళిపోయేవాడు [illegible] అటువంటి మన్యాదలకు [illegible] అయిన తెలుగునని భావించి [illegible] పడుచుదనాన్ని పూర్తిగా వగి, [illegible] లేకుండానే [illegible] వాకిలిదాకా పోసాగాడు [illegible] చూసి మేముకూడా [illegible] పోసాగాం. వాకిలిదగ్గ మేం తిరిగి మళ్ళీ [illegible] వచ్చేశాం.

మేము హెడ్‌క్వార్టర్స్ భవనం నుంచి రాజభవనం ఆవరణకు నడిచి, అక్కడినుంచి బయటిద్వారం చేరుకుని అక్కడ మౌనంగా ఒకరి వద్ద ఒకరు సెలవు పుచ్చుకున్నాం.

"అతిరహస్యం" అనే గుర్తుతో మాహిలియా పరిచయ ప్రమేయం గురించిన సంగ్రహ రిపోర్టు అన్ని ఆఫీసులకూ, సహకారి సంస్థలకూ, సంఘాలకూ, క్లబ్బులకూ అందజేయబడింది జపానులో ప్రజాస్వామ్యానికి గట్టి పునాదులువేసే, ప్రజాస్వామిక సూత్రాలు అమలులోకి తేవాలని మాక్ చెప్పిన మాటలు సంపూర్ణంగా ఉదహరించబడ్డాయి.

రెండురోజుల అనంతరం బ్రాడ్లీ సైనిక శాఖల ఉన్నతాధికారులు అందరికాకు తిరిగి వెళ్ళిపోయారు. జపానులో విమానాశ్రయాలను బలపరచడంగురించి, యుద్ధవ్యూహశాఖకు అమలు చెయ్యటం గురించి వారు "మాక్"తో మాట్లాడినట్లు పత్రికలలో వచ్చింది.

మా పరిచయాలను గురించి డాక్టర్‌తో చెప్పాను. అల్మాండ్ వాకర్‌ల ముందు నిలబడి ఉండిన పౌరులనుగురించి చెబితే, రాబర్టుహాస్ "వారు అతి ముఖ్యులు. వారికి 'సుప్రీమ్ కమాండర్‌గారి బుద్ధిబలగ' మని పేరు. ఆ లావాటి పొట్టివాడు సీనియర్స్ రోబుక్ అండ్ కంపెనీ బోర్డు అధ్యక్షుడు, వుడ్. బట్టతలగల బక్క పలచనివాడు చేడ్ నేషనల్ బాంకుకు ఉపాధ్యక్షుడు. వుడ్‌గారిది మేజర్ జనరల్ హోదా. మన హమ్ - హమ్ ఆయన కుడి భుజమట. హెడ్‌క్వార్టర్స్‌లో పని చేసే ఒక అమెరికన్ కొరియావాడు నాకీ సంగతి చెప్పాడు," అన్నాడు. బాస్టైలు, సెఫిలైట్, అనులైట్, టంగ్‌స్టన్ మొదలైన గనులనుగురించి వివరాలు కావాలని హమ్‌హమ్ అనటం నాకు మళ్ళీ జ్ఞాపకం వచ్చింది. కారణం నా కిప్పుడు బోధపడింది.

8

దక్షిణకొరియా అధ్యక్షుడు డాక్టర్ సింగ్మన్‌రీ సైనిక కార్యాలయం ప్రధానాయిన లీయ బ్యుంగ్ దుక్‌ను వెంట బెట్టుకుని సియోల్‌నుంచి వచ్చాడు. ఆయనకు స్వాగతం ఇవ్వటానికి మాక్ స్వయంగా హనెదా విమానాశ్రయానికి వెళ్లి, ఆయనను తనవెంట నేరుగా ఆఫీసులో ఉండే తన స్వగృహానికి తీసుకుపోయాడు. ఈ గృహంలో వెనక అమెరికా రాయబార కార్యాలయం ఉండేది. అతిథులు మర్నాటిదాకా ఉండి విమానంలో సియోల్‌కు తిరిగి వెళ్లారు.

ఆకస్మికాలో జరిగిన సంభాషణలను గురించి గుహా జంగా మాకెవరూ చెప్పలేదు. కాని ఈ సంభాషణలకు ఒకే కారణం ఉంటుందని మాకు తెలుసు. అక్కడ మిటుంటే, హిరియాలో జరగిన అసాధారణ వ్యూహాన్నిర్ణయాలను అమలు జరపటం.

కొరియాకు పంపటానికిగాను విమానికులనూ స్వయిపర్లనూ ట్రక్కులు నడిపే వాళ్ళనూ తరిఫీదు చెయ్యటాని అవాయమా ఆఫీసుకు ఉత్తరువు వచ్చింది. వైస్‌అడ్మిరల్ కోంబో తయారుచేసిన దళం ఓకినవా నుంచి కొరియాకు అప్పుడేపంపబడింది కొరియాకు వెళ్ళే వాలంటీర్లందరికీ అమెరికన్ యూనిఫారం నిచ్చారు. కమ్యుస్థానం చేరాక "మేం అమెరికన్ సైన్యంతాలూకు 42వ డెటాలియన్‌లో వాళ్ళం" అని చెప్పమని అందరికీ హెచ్చరించారు ఆ డెటాలియన్‌లో అమెరికా పౌరులయిన జపానీయులుంటారు. యుద్ధకాలంలో ఈ డెటాలియన్ రంగంలో గొప్ప ఖ్యాతి సంపాదించింది.

"కాలో" పత్రికం త్వరలో అమలు జరుగుతుందనీ, రిజర్వు పోలీసు సేన ఏర్పాటవుతున్నట్టు ప్రకటన జరిగిందనీ ఆఫీసులన్నిటిలోనూ చెప్పుకున్నారు

హాంకాంగ్ స్టాంపుతో జింటాన్ వద్దనుంచి కార్డు వచ్చింది. ప్రస్తుతం పైగాన్‌లో ఉంటున్న లెఫ్టినెంట్ జనరల్ రోడెషీ నన్ను అడిగినట్టు చెప్పమన్నాడని జింటాన్ రాశాడు. అంటే మా దళాలు అప్పుడే ఇంకొ[illegible]నాకు కూడా చేరాయన్న మాట.

[illegible] కొరియాకు వెళ్ళ[illegible] పడ్డాడని [illegible]

"కాని పోలీసు లేంచెయ్యగలం?"

"పోలీసులు వాళ్ళను వెంటాడుతూనే వున్నారు. మనవాళ్ళు, అమెరికన్‌లూ కూడానూ, అమెరికా వ్యతిరేక నినాదాలనూ, పోస్టర్లను తీసివెయ్యటానికి దళాలున్నాయి."

మాకారు వచ్చింది. మేం కిందికి దిగాం. మేంవాళ్లో పౌదరక్షులు ధరిస్తుండగా మోటారు సైకిళ్ళ చప్పుడు వినపడింది. ముగ్గురు మిలిటరీపోలీసులు మా కారుపక్కనే తమ మోటారు సైకిళ్ళు నిలిపి పోస్టరును తీసెయ్యసాగారు. నిప్పు ఆర్పే డబ్బాలాంటిది పెట్టి పోస్టరుమీద సబ్బునీళ్ళుకొట్టి తీగెల బ్రష్‌లతో పోస్టరును చించేశారు. తమపని అయిపోగానే వాళ్ళు డబ్బాలనూ, బ్రష్‌లనూ మోటారు సైకిళ్ళపై పెట్టుకుని వెళ్ళిపోయారు.

"జన సంచారం బాగా సాగే లోపుగా వారు తమ ఇళ్లలో ఉండే విధులన్నీ తిరగాలి" అన్నాడు కబురికి.

"వాళ్ళింకా వెందలాడే బయలు దేరాలి."

"అప్పుడు వాళ్ళు వెళ్ళిపోయాక పోస్టర్లు అంటిస్తారు."

"సియోల్‌లో కూడా పోస్టర్లు అంటిస్తున్నారు. ఒక్కసారి గోడల మీదే నినాదాలు రాసేస్తారు. ఈపని చేస్తుండగా ఎవడైనా కనిపిస్తే చాలు కాల్చి పారేస్తున్నారు" అన్నాడు త్సోయ్.

నేను తలఊపాను. అది చాలా మంచిపని.

మేం నిర్జనమైన వీధులగుండా నుకియబషీకేసి కారులో బయలుదేరాం. ఎందుకంటే పశ్చిమ గింజ్యోలో ఉంటున్న పాక్‌చాంగ్‌ను ఎక్కించుకోవాలి. మేం "జెయోమియుకి" పత్రికాఫీసు దాటి పడమటి మూలగా వీధిలోకి తిరగగానే ఇద్దరు పత్రికలమ్మే కుర్రాళ్ళు పొంగిపొరలే కేరుతుగా ఉండే గోడమీద ఏదో రాస్తూ కనిపించారు. మా కారుచప్పుడు విని వాళ్లు గంటలు గణగణ లాడిస్తూ ఏదో ఆవరణలోకి పారిపోయారు. కారులోపోతూ గోడమీద "వెంటనే వెళ్ళిపొండి!" అని చదివాను.

"పోస్టర్లు తీసేవాళ్ళు ఇదివరకే ఇటుగా వెళ్ళి ఉండాలి. వాళ్లు ఒకసారి వచ్చిపోతే చాలదు. పదే పదే చీటంతటా తిరుగుతూం డాలి." అన్నాడు కబురికి.

విమానాశ్రయానికి వెళ్లే దారిలో ఇంకా అనేక పోస్టర్లూ, కరపత్రాలూ కనిపించాయి. సీగిన స్టేషన్ సమీపంలో ఒక పుగారు దుకాణం గోడమీద పెద్ద నల్ల అక్షరాలతో, "ఆటంబాంబు నిషేధించాలి!" అని రాసి ఉంది. ఇవన్నీ దేవాలయం ప్రక్క ఒక స్తంభంమీద "ప్రపంచ శాంతిని కాపాడండి!" అని రాసి ఉంది.

విమానం బయలు దేరింది. రాజధానికి వీడ్కోలు చెప్పాను. ఈ పవిత్ర సమయంలో నేను గంభీరంగా ఆలోచిద్దామంటే నా మనస్సంతా పికలుయింది. ఆ ఇద్దరు పత్రికలమ్మే కుర్రాళ్ళు నా మనస్సులో నుంచి పోలేదు. మరి ఆరేడేళ్ళిట్లా వాళ్ళకు సైన్యంలో చేరే వయసు వస్తుంది. నాలుగున్నర ఏళ్ళక్రితం రాజసౌధం ఆవరణలో ఆ నాడు ఆత్మహత్య చేసుకొనటానికి ఒప్పుకోని పారిపోయిన విద్యార్థి లిప్పటికే సైన్యంలో చేరదగిన వయసువాళ్లు, సీసా విసిరేసిన ఆ కుర్రవాడు యుద్ధానుభవంగల మాజీ సైనికుడు. వీరిలో ఒక్కడుకూడా సామ్రాజ్యానికి సేవ చెయ్యటానికి పనికిరాడు.

పాక్ చాంగ్‌యోంగ్ ఏదో అల్ప నారంభించాడు. కాని నేను వినలేదు. అనుకోకుండానే నేను "వాళ్లుకూడా మనను మోసగిస్తారే" అని పైకి అనేశాను.

"ఎవరు?" అని పాక్ అడిగాడు. కాని నేను మౌనం తప్పించి, మా ప్రయాణం ముగిసేదాకా మాట్లాడలేదు.

సుకోస్ చేరగానే నేనొక జపానీ వాలంటీర్ల దళాన్ని చూశాను. ఆనాయమా ఆఫీసు ఆడేశానుసారం యీ

మెహబూబ్ ప్రొడక్షన్స్‌వారి సంగీతమయ హాస్యచిత్రం
[illegible] - [illegible] - మాలాసిన్హా

విశాలాంధ్ర

కథానిక

శ్రీవారి శ్రమదాన

"వానిరెడ్డి" [జూనియర్]

మహారాజ రాజశ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ రావుగారు ఆరోజు ఉల్లిపాలెంలో జరగనున్న శ్రమదాన మహోత్సవానికి ప్రారంభోత్సవం చేయుతారన్న వార్త పరిసర గ్రామాల్లో తీరాకాలం పొగమంచులా వ్యాపించిపోయింది. చుట్టుపట్ల గ్రామాల్లోనుంచీ, పల్లెల్లోనుంచీ జనం నేలయీనినట్టుగా బయలుదేరి శ్రీవారి శ్రమదానోత్సవాన్ని చూడటానికీ, వీలైతే ఉడతాభక్తి తలా పిడికెడు మన్ను మోయడానికీ వచ్చారు.

సాయంకాలం నాలుగ్గంటలయేసరికి సభావేదిక చుట్టూ జనం కిటకిటలాడుతూ కూర్చున్నారు. వేదిక నాయకుల చిత్రాలతోనూ, రంగు రంగు తెరలతోనూ, పచ్చటి మామిడి తోరణాలతోనూ, కొబ్బరి మండలతోనూ అలంకరించబడింది. శ్రీవారి అనుచరులు కొంతమంది పల్లెల్లోకీ, గ్రామాల్లోకీపోయి సభకు రావడానికి బద్ధకించిన మనుషుల్ని కదలేసి, మట్టీసి మరీ తీసుకొచ్చారు.

వేదికపైకి శ్రీవారిరాకకోసం ఎదురు చూస్తోన్న జనాన్ని ఉద్దేశించి శ్రీవారి అనుచరుల్లో అగ్రగామి అయిన భూమయ్య ఇలా అన్నాడు -

"మహాజనులారా! కొంచెం ఓపిక పట్టండి! మన రావుగారు ఒక అరగంటలో వస్తారు! అందాకా మీరు అల్లరిచేయకుండా - అంటే నిశ్శబ్దంగా కూర్చోవాలని మనవి!"

"ఇంకా ఎంతసేపయ్యా! కూర్చోవడం, ఇప్పటికే ఒకపూట పని చెడిపోలేనూ!" వినభాగాన కూర్చున్న జనంలోనుంచి ఒకడు అరిచాడు

జనం అంతా ఒక్కసారి గొల్లుమని నవ్వి వెనక్కు తిరిగి చూశారు. ఆ అరచినవాడు గుట్టు చక్కగా జనంలో కూర్చున్నాడు. జనంలో కలిగిన అలజడికి భూమయ్యగారి కళ్ళు చిటపటలాడిపోయింది.

వేదికమీద నుంచుని భూమయ్య - "సోదరులారా! నిశ్శబ్దంగా కూర్చోవాలి! ఒకపూట చెడినపని ఎటూ చెడిపోయింది! ఇప్పుడు పోయి మీరు మాతం చేసేది ఏముంది! కొద్ది నిముషాల్లోనే రావుగారు మంత్రిగారిని తీసుకువస్తారు రావుగారు ప్రక్క గ్రామంలో మశాంపేసియున్న మంత్రిగారిని తీసుకురాడానికి వెళ్లారు. ఈ పాటికి వస్తూండాలి! కూర్చోండి! కూర్చోండి!!" అని చేతులు ఊపుతూ అన్నాడు.

మంత్రిగారు వస్తారన్న మాట చెవులపడగానే నేలచీలి నుంచొన్నవాళ్లు కూర్చోసాగారు. అలా కూర్చుంటోన్న జనాన్ని చూడగానే ఇనుము డించిన ఉత్సాహంతో ఉప్పొంగిన భూమయ్య — "మహాజనులారా! యీ నాడు మనం ఇక్కడ ఎందుకు సమావేశమయ్యామో మీకు ఒకసారి గుర్తు చేయదలచుకొన్నాను. శ్రమదానం!! శ్రమదానం చెయ్యడానికి! దేశశ్రేయస్సుకోసం, మన గ్రామాభివృద్ధికోసం మనం అంతా ఇక్కడ శ్రమదానం చెయ్యడానికి సమావేశమయ్యాం!" అని ఇంకేదో చెప్పబోతుండగా జనంలో

దళాన్ని కర్నల్ సవైతెత్సుకా తీసుకు చేశాను: ఈ [illegible]కి చెందిన ఆఫీసర్లు అమెరికన్ యూనిఫారంలు ధరించి తిరిగారు. కాని నేనూ, పాక్ చాంగ్‌యోంగ్ దక్షిణ కొరియాలో మూడవ డివిజన్ తాలూకు యూనిఫారంలు వేసుకున్నాం. ఈ డివిజన్ రాజధానిలో వున్నది.

తిక్కోరెవ్వతినుంచి ఈ ప్రాంతీ కొయామా [illegible] వచ్చిన నా గాయమాలన్నీ [illegible] నాకు పూర్వాయే ధ్రువతిచెయ్యడం నాకు తృప్తిగా వుంది. అతను ఉత్తరం రాశాడు. ఎప్పుడో వస్తాడట. అంటే అది త్వరలో ఆరంభమవుతుందన్నమాట.

[illegible] నుంచి ఒకడులేచి భూమయ్య ఉపన్యాస ధోరణికి అడ్డుచ్చి — "మధ్యాహ్నం రెండుగంటల కొస్తానన్న మంత్రి సాయంత్రం ఏడు కావస్తున్నా ఇంతవరకూ అంకులేదు కదా! ఎంతసేపు కూర్చోమంటారయ్యా యీ ఎండలో!" అన్నాడు.

భూమయ్య గొంతు సవరించుకొని మాట్లాడబోతూండగా జనంలో మరొక పక్కనుంచి ఇంకొకడు అందుకొని —

"మంత్రిగారు పక్కదారినపడి మరోదోపుచేరారేమో చూడవయ్యా!" అన్నాడు.

జనం ఫక్కున నవ్వింది!

"అంతా ఎప్పటికీ జరుగదు! మన రావుగారు వెళ్లడమా, మంత్రిగారు రాకపోవటమూనా? మీరు కొంచెం ఓపికపట్టి కూర్చోండి! మంత్రిగారూ, రావుగారూ కొద్దిక్షణాల్లోనే వస్తారు. శ్రమదానోద్యమ చరిత్రలో మన ఊరి పేరు సువర్ణాక్షరాల్లో లిఖించబడబోతుంది. కొద్దికొద్ది నిముషాల్లోనే మనఊళ్లో ఒక అద్భుతమైన సంఘటన జరగబోతూంది. మన గ్రామస్థులం అంతా కలసి జేశంలో ఇంతవరకూ ఎక్కడా కనీవినీ ఎరగనంతటి శ్రమదానం చేయనున్న సమయం ఆసన్నమవుతూంది!" అన్నాడు ఉపన్యాసకుడు భూమయ్య ఉద్రేకంతో.

"ఆ చేస్తూనే వున్నాం గా! మధ్యాహ్నం రెండు గంటలకంటే ఎర్రటి ఎండలో కిందాపైనా కాల్తుంటే!" జనం మధ్యలో కూర్చున్న ఒక ముసలాడు తనలోతనే గొణుక్కున్నాడు.

"ఈ ఒక్కరోజేకాదు! యిలాంటి ఎన్నోరోజులు మనం శ్రమదానం కోసం త్యాగం చెయ్యాల్సి వుంటుంది ముందు ముందు!" అని భూమయ్య దూరంగా కనపడుతున్న రోడ్డుకేసి చూశాడు.

"అదుగో! వస్తున్నారు! వచ్చేశారు మంత్రిగారు!" అన్నాడు భూమయ్య రోడ్డుమీద మంత్రిగారి కారు లేపుతూన్న దుమ్ముచూసి సంతోషంతో

సభలోవున్న జనం అంతాలేచి మునివేళ్ళమీదనుంచొని మెడలుంచాచి జేరికను సమీపిస్తోన్న మంత్రిగారి కారును చూడసాగారు.

కారులోంచి శ్రీ రావుగారూ, మంత్రిగారూ దిగారు. గ్రామపెద్దలూ, శ్రమదానోద్యమ కార్యకర్తలూ మంత్రిగారిని సగౌరవంగా వేదికమీదకు తీసుకు వచ్చారు. మంత్రిగారి పక్కనే వేదికమీద శ్రీ రావుగారు కూర్చొన్నారు. భూమయ్య పడిపడి చెప్పిన మీదట జనం సర్దుకుని కూర్చున్నారు.

మంత్రిగారికి సన్మాన పత్రాలు వరుసగా వరుసగా లాంఛనాలన్నీ పూర్తయాక సదరు మంత్రిగారు శ్రమదానోద్యమ ప్రాముఖ్యాన్ని గురించీ ఆశయాన్ని గురించీ అందరూ ప్రజలు చేయవలసిన త్యాగాల్ని గురించీ సవివరంగా ఉపన్యసించారు. మంత్రిగారు 'దాహం' పుచ్చుకొని తమ స్థానంలో కూర్చోగానే శ్రీ రావుగారులేచి వైపుచదువు సవరించుకొని కొంతు సకలించి అమాత్యులవారు తెలిపిన భావాల్నే తన సొంత మాటల్లో వారు గంట చెప్పింది తన ఒక అర్ధగంటలో చెప్పి ముగించారు.

సభా కార్యక్రమం ముగిసగానే మంత్రిగారూ, రావుగారూ తమతమ లోకలిసి [illegible] శ్రమదాన కార్యక్రమం జరగాల్సిన చోటికి వచ్చారు.

ఈ కి ఆనుకొని ఉత్తరపుమూలన వున్న శిథిల దేవాలయ పునరుద్ధరణ సచివోత్తముల సమక్షంలో ఆనాడు శ్రీ రావుగారి శ్రమదానంతో ఆరంభం కాబోతూంది. శ్రీ రావుగారు తేవాలయ పునరుద్ధరణకుగాను స్వతంత్రంగా తమ తలమీద పట్టుమని గుప్పెడు జుట్టుకూడాలేదు. బట్టతల వాళ్ళకు మట్టిమోయడం చెడ్డ ఇబ్బందే సుమా—!

"అం! కానీయండీ పల్లిక!"

రావుగారు తన ఆలోచనల్లోనుంచి బయటపడి చేతులోవున్న పల్లిక గోతిలోనుంచున్నవాడికి అందించారు. అతడు పల్లిక అందుకొని పల్లికనిండా మట్టి పారతో ఎత్తి పోస్తోన్నాడు.

వీడి గుంపతెర! పల్లికమీద అంత ఎత్తున పోస్తాడేంటట్టి! ఇదేమన్నా మట్టా మణాలా మోయడానికి? అంత మీదుట్లకి మోయడం మాటలా? తన వల్ల అవుతుందా? అసలు తనకువచ్చిన పల్లిక రీపెద్దదా ఏంటి! ఆభూమయ్య మంత్రిగారు మోసిన పల్లికలు దీనికంటే చాలా చిన్నవిగదూ? పైగా తన పల్లిక అరుగు మరీ మోటుగా

(మిగతా 10 పేజీలో)

హిమాయత్ సాగర్ కమ్యూనిటీ ప్రాజెక్టు శిక్షణా కేంద్రం

గ్రామ సేవకులకు తర్ఫీదు నిచ్చేందుకై ప్రభుత్వం చేస్తున్న కృషి

[జూన్ 5-22 వరకు హైద్రాబాద్ ప్రభుత్వ యాజమాన్యాన శాసన సభ్యులు, పత్రికా విలేఖరుల బృందం ఒకటి వివిధ ప్రాజెక్టు ప్రాంతాలలోను, చారిత్రక ప్రదేశాలలోను పర్యటించి వచ్చింది. ఆ బృందంతోపాటు పర్యటనలో పాల్గొన్న విశాలాంధ్ర పత్రికా సహాయ సంపాదకులలో ఒకరైన శ్రీ రాంభొట్ల కృష్ణమూర్తిగారు, హిమాయత్ సాగర్ కమ్యూనిటీ ప్రాజెక్టు శిక్షణా కేంద్రాన్ని గురించి వ్రాసిన వ్యాసాన్ని దిగున ఇస్తున్నాం—సం.]

హిమాయత్ సాగర్ చెరువుకింద కొత్తగా వెలిసిన పేట రాజేంద్ర నగర్. జాతీయ విస్తరణ కార్యక్రమాన్ని అమలుజరిపే కార్యకర్తలకు శిక్షణనిచ్చే కేంద్రం ఇక్కడవుంది.

ఈ కేంద్రం 1952 ఆగస్టు నెలలో 70 మంది యువవిద్యార్థులతో మొదలైంది. భారతదేశంలో స్థాపించిన మొదటి ఆయిదు విస్తరణ శిక్షణ కేంద్రాలలో ఇదొకటి. ఇలాంటి కేంద్రాలిప్పుడు దేశంలో 48 వున్నాయి.

హిమాయత్ సాగర్ హైద్రాబాదుకు నైరుతిదిశగా 15 మైళ్ల దూరంలోవుంది ఆ చెరువుకింద ఎన్నెలెన్నెలలా వున్న కొండలమీద చక్కని భవనాలు వెలిశాయి. విద్యార్థులు పనిచేసే పొలాలు, తోటలు, శిక్షణ బృంద నివాసాలు, విద్యార్థుల నివాసాలూ అన్నీ కలిసి మొత్తం 250 ఎకరాలస్థలంలో విస్తరించివున్నాయి పశువైద్య పరిశోధనాసంస్థ, రాష్ట్ర వ్యవసాయ పరిశోధనాసంస్థ, రాష్ట్ర అటవీ పరిశోధన సంస్థలు కూడా అక్కడే వున్నాయి విద్యార్థులు ఈ సంస్థలలోకూడా ప్రత్యేక శిక్షణ పొందుతూ వుంటారు

ఇక్కడ విస్తరణ శిక్షణ కేంద్రంతో పాటు ప్రాథమిక వ్యవసాయపాఠశాల, సాంఘికవిద్యా ప్రచారకుల శిక్షణ కేంద్రం, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల శిక్షణకేంద్రంకూడా వున్నాయి. ఇక్కడ మరో మూడు రకాల శిక్షణ కేంద్రాలను, వ్యవసాయ కళాశాలను స్థాపించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇవన్నీ పూర్తిఅయిన పిదప రాజేంద్రనగరం పెద్దగ్రామీణ విశ్వవిద్యాలయంగా తయారవుతుందని అధికారులు అంటున్నారు.

ఇప్పుడే శిక్షణకేంద్రంలో120మంది విద్యార్థులున్నారు. క్లాసురూములోకి వెళితే పాఠాలు చర్చరూపంలో వినిపిస్తాయి. లేదా విద్యార్థులందరూ పొలాల్లో పని చేస్తూ కనిపిస్తారు. కొందరు ఇటుకలు తయారుచేస్తూ, మరికొందరు కొలిమిదగ్గర కమ్మరంపని చేస్తూ, ఇంకొందరు సినిమా ప్రొజెక్టరు ఎలా ఉపయోగించాలో తెలుసుకొంటూ, వేరొక కొందరు పశువైద్యాన్ని అభ్యసిస్తూ గోశాలలో మనుకు గోచరిస్తారు.

పాఠ్య ప్రణాళిక

ఇక్కడి పాఠ్యప్రణాళిక స్వయంపోషణ వేరు. గ్రామాభ్యుదయానికి విద్యార్థులు ఎలా పాటుపడాలో ఇక్కడ బోధిస్తారు వ్యవసాయం, ప్రజారోగ్యం, పశువైద్యం, పశుపోషణ, తెగుళ్ల నిర్మూలం, విద్యావ్యాప్తి, గ్రామ సహకారోద్యమం మున్నగు విషయాలలో ప్రాథమిక విజ్ఞానాన్ని కలిగిస్తారు. ఈ విజ్ఞానాన్ని గ్రామాలలో ఎలా వినియోగించాలో బాలాల్లో, గ్రామాల్లో ప్రత్యక్షంగా పని చేయడం ద్వారా నేర్పుతారు. గ్రామస్థులతో చనువు ఎలా సంపాదించాలి? వారితో ఎలా మసలాలి అనేది చెప్పుతారు. విద్యార్థులలో పరిశుభ్రతనూ, కలుపుగోరుతనాన్నీ పెంపొందిస్తారు.

ఈ శిక్షణ పొందగోరేవారికి కనీస అర్హత మెట్రిక్యులేషన్ పరీక్ష అయి వుండాలి అతడు గ్రామజీవితంతో పరిచయంగలవాడై వుండాలి. అంగుళం వచ్చిన దరఖాస్తులన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించి రెండుసార్లు పడపోతలుపోసి కావాలసిన 120 మంది విద్యార్థులను ప్రతి ఆరు నెల్లకూ ఎంచుకొంటారు. ఈ ఆరు నెల్లలోను ఒకరకంగా వీరికి గ్రామీణ జీవితం అలవాటు అవుతుంది గ్రామస్థులలాగే వీరుజీవితంలో లేవాలి. మన్నులో పేడలో పనిచేయడానికి అలవాటు పడాలి. వినయమూ, అడకువ నేర్చుకోవాలి. గ్రామాల్లోకి వెళ్ళినతర్వాత వీరు పాటించవలసిన ప్రథమసూత్రం ఇది:

"నీకేదో గొప్పవాడవనీ, చదువుకొన్నవాడవనీ భావం గ్రామస్థులకు కలిగించరాదు. నిన్ను తమలోఒకరుగా వారుచూసేటట్లు మెలగాలి. వారికంతా తెలుసునో, ఏంతెలుసునో ముందు కనిపెట్టు. వారికన్న ఏవిషయంలోనైనా నీకు ఎక్కువ తెలిస్తే ఆ తెలిసిన విషయాన్ని వారికి నచ్చచెప్పు నీవు వారిలో కలిసిపోయి సేవాభావాన్ని, వినమ్రతను ప్రదర్శించాలి."

ఇక సూత్రాన్ని విద్యార్థులూ, అధ్యాపకులూకూడా శిక్షణ కాలంలో పాటిస్తారు. అధ్యాపకులుకూడా విద్యార్థులతో కలసి మెలిసి పోతారు వీనివల్ల విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కార్యదీక్షత పెంపొందుతాయని అధ్యాపకుల అభిప్రాయం. శిక్షణ కేంద్రంలో అన్నికులాలవారు, అన్నిమతాలవారు వున్నారు. వారి భోజనాలదగ్గరకాని మరొకచోటకాని యీ కులవిభేదాలు కనరావు

గ్రామ జీవితంతో సంబంధం

వీరి శిక్షణలో సిద్ధాంతం అవసరమేకాని అంతకన్నా ఆచరణ ముఖ్యం అవడంవల్ల మొత్తం 120 మందినీ ఆరు దళాలుగా నిర్మించి ప్రత్యక్ష విజ్ఞానం బోధిస్తారు. విద్యార్థులు తమ దళనాయకుని ఎన్నుకొంటారు. ఆ దళనాయకుడు అధ్యాపకునికితోడ్పడుతూ వుంటాడు. ఇలాగ సిద్ధాంత ఆచరణలను సమ్మేళనం చేయడంలో ఇతర కేంద్రాలకన్న హిమాయత్ సాగర్ కేంద్రం చాలా సఫలితాలను సాధించిందని అధికారులంటున్నారు.

అసలు 1952 లో ఈ కేంద్రాన్ని ప్రారంభించినప్పుడు వ్యవసాయశాస్త్రంలో శిక్షణ పాత పద్ధతుల మీదే నడిచేది. ముందు వృక్షశాస్త్రంతో చదువు ప్రారంభమయేది వృక్షాల జాతులు, వాటి అంగాలూ, స్నాయువులు వగైరా సిద్ధాంతాలను మారి పోసేవారు. కానిఈనాటి శిక్షణా పద్ధతివేరు.

ఈనాడు వృక్షశాస్త్రంతో చదువు ప్రారంభంకాదు. గ్రామానికి వెళ్ళగానే గ్రామ సేవకునికి ఎదురయ్యే వ్యవసాయ సమస్యలతో ఈ చదువు ప్రారంభమౌతుంది. భూసారలోపం, నాసిరకం పంటలు, నీటి ఎద్దడి, నాసిరకం విత్తనాలు, పాతకాలపు పనిముట్లు లాంటి సమస్యలమీద ముందు అధ్యయనంప్రారంభమౌతుంది. ఈ సమస్యలను గురించి గ్రామ సేవకుడు ఏంచేయాలి అన్న విషయంమీద చర్చ సాగుతుంది. సిద్ధాంతాన్ని ఆచరణతో మేళవించి ఇక్కడ నేర్చుకొంటారు. నిస్సారభూములే విత్తనాలే సిద్ధాంతంతో పాటు ఎరువులను గురించి నేర్చుకొంటారు. గ్రామాలలో ఎరువుల అవసరాన్ని ఎలా చెప్పాలో నేర్చుకొంటారు. పచ్చిఎరువుల వాడకాన్ని ఎలానచ్చచెప్పాలో, కంపోస్టు గోతులను ఎలాతవ్వాలో, పేడ వగైరాలను ఎలా నిలవచేయాలో, ఇతర రకాల ఎరువులను ఎలా వాడాలో, వాటిని, రైతు దగ్గరకు ఎలా కొనిపోవాలో తెలుసుకొంటారు. ఇలాగ విద్యార్థి శిక్షణ పూర్తి అయేసరికి అతడికి భూసారం, వృక్షశాస్త్రాల్లో సిద్ధాంత పరిజ్ఞానమే కాకుండా గ్రామంలో వున్న భూముల్లో ఆ మొక్కలు ఏం చేస్తేబాగా పెరుగుతాయి అన్న అనుభవజ్ఞానంకూడా అతడికి అలవడుతుంది.

హైద్రాబాదు నగరానికి చుట్టూవున్న మారు గ్రామాలకు హిమాయత్ నగర్ శిక్షణ కేంద్రానికి ప్రయోగరంగంగా చేశారు. విద్యార్థులు కేంద్రం నుండి వెళ్ళి ఈ గ్రామాలలో 15 రోజులపాటు పనిచేస్తారు. తమకు కావలసిన పరికరాలను, బీజాలను తీసుకొని వీరు గ్రామాలకు పోతారు.

ఇలాగ గ్రామాలకుపోయే విద్యార్థులు 20 మంది ఒక దళంగా ఏర్పడతారు. ప్రతి దళ నాయకుడూ ఇద్దరేసి అధ్యాపకులుంటారు. ప్రతి బృందమూ తాము చేయవలసినపనికి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొంటారు. వయోజన విద్యాకేంద్ర స్థాపన, జపాను పద్ధతిని వరిసాగు ప్రదర్శనం, గ్రామ కమిటీ సెలకొల్పడం, వైజ్ఞానిక ప్రదర్శనాల ఏర్పాటు, కొత్తవాళ్ల ప్రదర్శనం ఇలా ఏదో ఒక కార్యక్రమాన్ని చేసుకొంటారు ప్రతిరాత్రి అధ్యాపకులూ, విద్యార్థులు కలిసి తాము మెసుకొన్నదే సమస్యలను గురించి చర్చిస్తారు మర్నాటికి కార్యవిధానాన్ని నిర్ణయించుకొంటారు

విద్యార్థులు ఎన్నిక

ప్రతి ఆర్నెల్లకు ఈ కేంద్రంలో శిక్షణకు విద్యార్థులను తీసుకొంటూ వుంటారు. మొత్తం 120 స్థానాలకు సుమారు 500 దరఖాస్తులు వస్తూ వుంటాయి. దరఖాస్తులు హైద్రాబాదు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి డైరెక్టుకు పంపాలి. అభ్యర్థులు కనీస యోగ్యత: మెట్రిక్యులేషను, 18 సంవత్సరాలకు మించిన వయస్సు, గ్రామజీవితంతో పూర్వపరిచయం

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి డైరెక్టరూ, వ్యవసాయశాఖ డైరెక్టరూ, కమ్యూనిటీ ప్రాజెక్టుల డైరెక్టరూ, శిక్షణకేంద్రం ప్రిన్సిపాలూ, ఇద్దరు మహిళలతోసహా ముగ్గురు ప్రముఖ పౌరులూ కలిసి సెలెక్షన్ సంఘం ఒకటి ఉంటుంది.

అధ్యాపకులు

ఈ శిక్షణ కేంద్రానికి అధిపతి ప్రిన్సిపాలు. విద్యాబోధనలలో ఆయనకు సహాయకులు ఇద్దరు వ్యవసాయశాస్త్ర నిపుణులు, ఇద్దరు విద్యాక్షేత్రాలు- ఒక సహకారశాస్త్ర నిపుణుడు, ఒక గృహనిర్మాణ నిపుణుడు, ఒక అటవీశాస్త్ర నిపుణుడు, ప్రాథమిక చికిత్స నేర్పడానికి ఒకవైద్యుడు, ఒక పశువైద్యుడు, రచెన్యూ పరిపాలనాపద్ధతి బోధకుడు వుంటారు. ప్రిన్సిపాలు విస్తరణ కార్యక్రమంలో నిపుణుడు.

వీరు వారం వారం సమావేశమై అంతవరకూ బోధచేసిన విషయాన్ని సమీక్షిస్తారు. వచ్చేవారం బోధనాక్రమాన్ని చర్చించి నిర్ణయించుకొంటారు. వీరందరికీ రాజేంద్ర నగరంలో నివాసగృహాలున్నాయి.

ఆర్థిక సహాయం

విద్యార్థులకు భోజనానికి నెలకు 26 రూపాయలకన్న మించదు. ఈ కేంద్ర నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ, అమెరికా సాంకేతిక సహాయనిధి ఫౌండు ధర్మసంస్థ ఆర్థిక సహాయం చేస్తున్నాయి. భవనాలను హైద్రాబాదు ప్రభుత్వం కట్టించింది కేంద్రం లక్ష రూపాయలు మంజూరు చేసింది అది తొలి ఏడాదికే ఖర్చు అయిపోయింది. అమెరికా సాంకేతిక సహాయనిధివారు జీపులు, ఫిల్ముప్రొజెక్టరు వగైరాల రూపంగా 30 వేలు ఇచ్చారు. ఫౌండు ధర్మసంస్థవారు 3,33,300 రూపాయల విరాళం ఇచ్చారు. ఇది నాల్గవ ఏడాది ఖర్చుల నిర్వహణకుకొరిగ్గా మిగిలింది. నాల్గవ ఏడాదివరకూ కావలసినకొరత దాదాపు రెండులక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. 5 వ ఏడాదినుంచీ కేంద్ర నిర్వహణ బాధ్యతను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా భరిస్తాయి.

శిక్షణకేంద్ర భవనాలలో విద్యార్థుల శయనాగారాలు, గ్రంథాలయం భోజనశాల, వంటశాల, క్లాసురూం, అతిథిగృహం, గ్రామసేవికల నివాసగృహం, సిబ్బంది గృహాలు ఆహిమయత్ సాగర్ కొండలమీద అక్కడక్కడ రాళ్ళలోంచి మొలిచినట్లు కనిపిస్తాయి. ఈకేంద్రానికి అనుబంధంగా ఒక కోళ్ళకొడ్డివుంది. అక్కడ 300 గుడ్లనుపెట్టే లెగారన్ జాతిని పెంచుతున్నారు. గ్రామాలలో నిర్మించదగు మాదిరి కుటీరం కూడా ఒకటుంది. దానికి కూలికాక 350 రూపాయలు అయింది.

సహకార సంఘం

శిక్షణ కేంద్రంలో విద్యార్థులు ఒక సహకార దుకాణాన్ని నడుపుతున్నారు. దాని వాటా ధనం 540 రూపాయలు; వాటా 2 రూపాయలు. ఈ దుకాణంలో విద్యార్థులకు కావలసిన సబ్బులు, తినుబండారాలు టూత్‌పేస్టులు, తినుబండారాలు నెలకు సుమారుమీద వేయి రూపాయల వ్యాపారం ఇక్కడ జరుగుతుంది దీని నిర్వహణ బాధ్యత పూర్తిగా విద్యార్థులదే.

రచెన్యూ వ్యవహారాలు గల ఈ ఒక్క కేంద్రంలో మాత్రమే శిక్షణ నిస్తున్నారు. అన్నా ఇటీవలనే ప్రారంభించారు. గ్రామాలకు సంబంధించిన చట్టాలను గురించి, రచెన్యూ పద్ధతిని గురించి, కౌలుదారీచట్టాలను గురించి వారికి ప్రాథమిక విజ్ఞానం కల్పిస్తారు.

పశువైద్యంతోపాటు మేలుజాతి పశుపోషణ, కోళ్ళ పెంపకం, చేపల పరిశ్రమ మీదకూడా శిక్షణనిస్తారు అలాగే గ్రామ పారిశుద్ధ్యం, కలరా, ప్లేగు, సన్నిపాతం, క్షయ, కష్టమున్నగు రోగాలమీద ప్రాథమిక విజ్ఞానం వీరికి కల్పిస్తారు.

విద్యార్థినులు

గ్రామ సేవకులతోపాటు గ్రామ సేవికలకుకూడా శిక్షణ నిస్తున్నారు. అయితే వీరి సంఖ్య ఇంకా తక్కువగా వుంది బోధన భాష ఇంగ్లీషు. ఆలమగలు శిక్షణ పొందడానికివస్తే వారికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారు ఉద్యోగం ఇచ్చేటప్పుడుకూడా వారిద్దరినీ ఒకే కేంద్రంలో వేస్తారు.

సాంఘిక విద్యాప్రచారక శిక్షణ పొందడానికి గ్రాడ్యుయేట్లు కావాలి. అక్కడ కూడా ఆలుమగలకు ప్రాధాన్యంవుంది. ఇప్పుడేకేంద్రంలో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శిక్షణ పొందడానికి ఈజిప్టునుంది, పశ్చిమ ఆఫ్రికానుంచి వచ్చినవారు కొందరున్నారు.

ఇదివరకమ్మగాం, వడ్రంగంలాంటి గ్రామీణ వృత్తులలో ఉత్తమ శిక్షణ నిచ్చే ఏర్పాటు కూడా వుంది. కాని ఈ తరగతులకు గ్రామ వడ్రంగులూ, కమ్మరులూ ఎక్కువమంది రావడం లేదు.

వీరికి శిక్షణశాలంలో 30 రూపాయలు విద్యార్థి వేతనం ఇస్తారు. గ్రామంలో పనిచేసుకొంటే ఆ యువకుడు రోజుకు రెండుమూడు రూపాయలు సంపాదించుకొంటాడట అందుకని ఈ శిక్షణ వారికి ఆకర్షణీయంగా లేదని కేంద్ర నిర్వాహకులు చెప్పారు. దీన్ని ఆకర్షణీయంగాచేసే మార్గాలను వారు ఇప్పుడు ఆలోచిస్తున్నారు.

శ్రీ రాంభొట్ల కృష్ణమూర్తి

విషయపరిజ్ఞానంగల గ్రంథాలనే పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించాలి

ఆంధ్ర సారస్వత సమితి సమావేశంలో నిడదవోలు వెంకటరావుగారి ఉపన్యాసం

ఆగస్టు 24 వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల ఆంధ్ర సారస్వతసమితి ద్వితీయ సమావేశానికి అధ్యక్షత వహించిన దర్శనాచార్య శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ భారతీయభాషల్లో ఏ భాషా ఆంధ్ర భాష అంతకున్నంత ప్రాచీనమను అందులోలేదనీ, సవరాలంలో సాహితీగతి ప్రగతిమార్గాన్ని గుర్తించడానికి పాండిత్యమూ, కవితా, ప్రతిభా ప్రధానమని పలికారు. ఇంకా "కావ్యగతమైన నవరసాలకూ హృదయ రసీకరణ శక్తివున్నది. నీరసత్వం ఆత్మగతమైనది. అది కావ్యప్రపంచంలో లేదు" అన్నారు.

జాటి ఉపన్యాసకులయిన ఆచార్య శ్రీ నిడదవోలు వేంకటరావును పరిచయంచేస్తూ "వీరు తెలుగులో అచ్చుపడ్డ, అచ్చుపడకుండాఉన్న గ్రంథాలన్నీ అప్పకవిప్పగల వ్యక్తి 244 ప్రాచీనరామాయణ గ్రంథాలను పరిశోధించారు. విశాఖపట్టణమాండలికాలతో తేటతెనుగు వాకట కస్టేటట్లుగా కావ్యరచన చేశారు. ఈనాడు తంజావూరు సరస్వతీమహాల్లో దాదాపు 2000 తెలుగు గ్రంథాలున్నాయి. వాటిని తెలుగువాళ్లకి ఇవ్వడానికి తమిళులు అంగీకరించడం లేదు తెలుగుదేశంలో ఒక్కొక్క గ్రామమూ పడేసి ప్రాచీన గ్రంథాల ప్రకటనకు పూనుకుంటే ఎంతో మేలవుతుంది" అన్నారు. రంగనాథ రామాయణ ప్రకటన గురించి ప్రసంగిస్తూ "రంగనాథరామాయణాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రకటించింది. కట్టమంచి రామారెడ్డిగారు చెయ్యవలసిన కవచం చేశారు. కాని కొందరు రసికపండితులు దానికి అన్యథా అన్యథా వ్యాఖ్యానాలు చేశారు. దానిలో విశేష కృషిచేసిన నిడదవోలు వేంకటరావుగారు దాని ని గురించి ముచ్చటిస్తారు. కొంద రాంధ్ర విద్యాధ్యయనం చేస్తారు. జీకం పంపాదిస్తారు. అంతటితోసరి. వారు ఏవిశేషాన్నీ లోకానికి చెప్పరు. అయినా మనం వ్యథపడం. ఆంధ్ర, సంస్కృత భాగ్యాపకులు భారభారం కిలవారు. అది మనకు సంభారం. వారుమాత్రమే ఏవిశేషాన్ని అందజెయ్యాలన్నా అందజేస్తారు. నేటి విశ్వవిద్యాలయాలు తగినంత పనిని ఇలాంటి సమర్థ విద్వాంసులచేత చేయించాలన్నదే మా అపేక్ష. కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాలకు కలపి ఒక విశ్వవిద్యాలయమేవస్తే ఇంతవరకూ విశ్వవిద్యాలయాలు చేసిన పొరపాటు మేము చెయ్యం. వారు చెయ్యని కృషిని మేము చేస్తాం చెయ్యడానికి సమర్థులైనటువంటి విమర్శకుల చేత చేయించడం మా అపేక్ష వీరు అటువంటిదానికి మార్గనిర్దేశం చెయ్యాలి" అన్నారు.

ఉపన్యాసకులు ఆచార్య శ్రీ నిడదవోలు వేంకటరావు విద్యార్థుల పాఠ్యగ్రంథాలగురించి చెప్పతూ "విషయపరిజ్ఞానం కలిగిస్తూ, నిర్దిష్టవస్తువుగల గ్రంథాలనే పాఠ్యాలుగా నిర్ణయించాలి. వాదోపవాదాలతో నిండిన గ్రంథాలను విద్యార్థులకు పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించరాదు" అన్నారు. రంగనాథరామాయణం గురించి ప్రస్తావిస్తూ "1940 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ గ్రంథాన్ని ప్రకటించింది. ప్రభాకరశాస్త్రిగారు సంపాదకులుగా ఉన్నారు. సాధారణంగా సంపాదకులే పీఠికా కర్తలుకూడా అవుతారు. కాని ఈ గ్రంథానికి ప్రభాకరశాస్త్రిగారు కాక మరొకరు పీఠిక వ్రాశారు

ప్రభాకరశాస్త్రిగారే పీఠిక వ్రాసి ఉంటే ఇప్పుడున్నన్ని పొరపాట్లు ఉండేవికావు. ఆయన సిద్ధహస్తుడు' ఆనాడు ఆయనతో సమానమైనవాడు- ఒక్క గిడుగురామమూర్తిపంతులుగారు మాత్రమే. ప్రస్తుతం ఉన్న పీఠికలో, పోసీ, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు వ్రాసిన రంగనాథ రామాయణ వ్యాసంలోనైనా రంగనాథ రామాయణ పూర్వచరిత్రను వ్రాయలేదు. రంగనాథ రామాయణం చాలాకాలం పూర్వమే అచ్చుపడ్డది. దానిలో పీఠికా మొదలైనవిలేవు. అసలు రంగనాథ రామాయణ ప్రతిని చక్కగా పరిశోధించి వ్రాయించినవాడు బ్రౌను దొరగారు. ఆయన తాను 15 ప్రతులను చూచి, పరిశోధించినట్లు లండన్‌లో ఉన్న ఇండియా ఆఫీసు ప్రతినిధితో కూడా సంప్రదించినట్లు ఆయన ఆంగ్ల పీఠికలో వ్రాశారు. ఆ విషయాన్నికూడా చెప్పకుండా రంగనాథ రామాయణంనైన వ్యాసం వ్రాయడం విమర్శనా పద్ధతికాదు ఇంకొక లోపంకూడా ఉంది. విశ్వవిద్యాలయ ప్రతిలో చిట్టచివర కొన్ని అనుబంధాలు ప్రకటించారు. అవి రంగనాథుని రచనలో చేరవలసినవని వారిభావం కాని, వారు అనుబంధంలో చేర్చినవి కట్టా వరదరాజు వ్రాసిన వరదరాజు రామాయణంలోనివి ద్విపదరామాయణాలు రెండే ఉన్నవి కాళ్ళపాక అన్నమయ్య వ్రాశాడట; కాని లభించలేదు. ఈ రెండింటిలోనూ, రంగనాథ రామాయణంలోవి అనేవి వరదరాజు రామాయణంలో స్పష్టంగా కన్పిస్తున్నవి. అందువల్ల ఏది ఎందులో చేరిందో ఆలోచించాలి" అన్నారు.

కర్తృత్వాన్ని గురించి చెబుతూ "రామాయణంలో గోనబుద్ధారెడ్డి అని, రెడ్డి అంతమందుకలిగి యక్కడాలేదు అయినా విశ్వవిద్యాలయంవారు గోనబుద్ధారెడ్డి రచనగా ప్రకటించారు. బ్రౌనుదొరగారు బుద్ధరాజు అని వ్రాశారు. గ్రంథంలో బుద్ధభూపాలుడు - క్ష్మానాథుడు అన్నట్లుగానే ఉన్నది తప్పిస్తే రెడ్డిఅని ఎక్కడా లేదు. అందువల్ల అతడు రెడ్డి అని చెప్పడానికి ఎక్కడా ఆధారం లేదు. ఇంకా, ఇంటిపేరు విషయంలో కూడా వైవిధ్యం వున్నది. వారి యింటిపేరు గోనశాలు, కోన అని కొందరంటున్నారు.

"కాని గోకర్ణ క్షేత్రభవం గోనపేరు గోకర్ణజేవుని వంశంవారు, సూర్యవంశపు రాజులు. ఇంతకూ బుద్ధరాజు వ్రాశాడని పుస్తకంలో ఉన్నది. లాక్షణికులనుబట్టీ, వాడుకనుబట్టీ రంగనాథుడు వ్రాశాడు. శైవకవి చక్రపాణి రంగనాథుణ్ణొక డున్నాడు. కాని శైవకవుల రచనలను సాధారణంగా లాక్షణికులు ఉదహరించుచుందువల్ల అనేక కారణాలనుబట్టి వలిచేటి రంగనాథుడు రామాయణకర్త కావచ్చును" అని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

శ్రీ మాధవరామశర్మ సమాపనోపన్యాసంలో "ఏకవిధాభిప్రాయంతో పరిశోధన పరిమత్తు కావాలి. ఈనాడు ఖండనాత్మక సృష్టి వస్తున్నది. కాని అదికాదు. మండనాత్మక సృష్టి రావాలి. లలిత మధురసూక్తి కావాలి. ఒకరి నొకరు వెక్కిరించుకోవడమూ, గిచ్చుకోవడమూ కూడదు. వర్ధిష్ణువులైన యువకులు ఏఏ గ్రంథాలను అధ్యయనంచాలో తెలియజెయ్యాలి" అన్నారు.

తమ ఉపన్యాసాన్ని ముగిస్తూ "కొందరు సార్వమాండలికమైన భాష కావాలంటున్నారు. ఎందుకు కావాలి? అసలు సారస్వతం సార్వమాండలికంగా వస్తున్నదా? రాజకీయాలు సార్వమాండలికంగా ఉన్నవా?" అని ప్రశ్నిస్తూ ప్రజాసామాన్యం హృదయాన్ని స్పందింపజెయ్యగలగడమే ప్రధానమైన విషయమని నిర్ధారించారు.

శ్రీ టి. భాస్కరరావు ధన్యవాదాలు సమర్పించారు.

శ్రీవారి శ్రమదానం

[ఎవ పేజీ తరువాయి]

అల్లుడువాడవడోకాని! ఎంతిగోడుగా వుందోమాకు పల్లక అమిరంతా? దీంతగాల్యా పల్లక! వాడి సిగగోసిన అల్లిక—

"ఓరావుగారూ! ఇందా! పల్లిక!" గోతిలోనుంచి నిండుపల్లిక రావుగారి మాడుకేసి చూస్తూవచ్చింది.

"ఆఁ! రానియ్యండి! రానియ్యండి!" బింకంగా అని రావుగారు మట్టిపల్లిక అందుకొన్నారు

చేతులు వణకుతున్నాయి. మట్టిపల్లిక నెత్తిమీదకు పోవడానికి మారాంచేస్తూంది. రావుగారు పస్సు బిగించి గుడ్లు మిటకరించి పల్లిక నెత్తికి ఎత్తుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు. రావుగారి అవస్థ కనిపెట్టి భూమయ్యవచ్చి రావుగారికి సాయంపట్టి మట్టిపల్లిక నెత్తికి ఎత్తాడు

'తస్సాదియ్య పల్లిక! మాడంతా పుండులా అయిపోయింది! ముక్కుబ్లోకీ, కళ్లబ్లోకీ పల్లికలోనుంచి మట్టి జారి గడుతూంది దీనికితోడు!' అనుకొంటూ రామారావుగారు పల్లిక మోసుకుపోయి అంతి దూరాన మట్టి కుమ్మరించాడు. పల్లికలోని మట్టి విసరబోయి యీసారి అమాంతం పల్లెకనే విసిరేశాడు! పాపం ఏంచేస్తాడు మరి! చేతులుపట్టుదప్పిపోతూంచేను.

"రావుగారూ! మంత్రిగారికి వెళ్ళే వేళయిందట!" అంటూ భూమయ్య కిందపడ్డ మట్టిపల్లికేసి మాస్తోన్న రావుగారి దగ్గరకొచ్చాడు

"ఆఁ! అన్నట్టు మర్చిపోయాను! పద! మంత్రిగారిని సాగనంపుదాం!" అంటూ మంత్రిగారి కారుదగ్గరకు నడిచాడు రావుగారు

శ్రమదాన కార్యకర్తలూ, గ్రామస్థులూ కలసి మంత్రిగారిని సాగనంపారు. రావుగారిదగ్గర శలవుపుచ్చుకొని మంత్రిగారు మిట్టపేదాయపాలెంలో జరుగనున్న ఆధ్యాత్మికి మహాసభలో ప్రారంభోపన్యాసం చేయడానికి సపరివారంగా తరలి వెళ్ళారు

మంత్రిగారు వెళ్ళిన పావుగంటకల్లా నేటి శ్రమదాన కార్యక్రమం ముగిసింది. ఎటువాళ్ళటు వెళ్ళిపోయారు. శ్రీ రావుగారు భూమయ్యతో కలసి ఇంటికి బయలుదేరారు. ఎవడ్ని చూసినా పనికి పర్లు దాచుకు నేవాడే కనబడుతున్నాడేంరా! ఊర పొద్దుకూకలేదు! అప్పుడే వెళ్లిపోయారూ!"

"ఇవ్వాళ కొద్దే ముందిలే బాబుగారూ! మామూలువేళకే వెళ్లారు కూలీలంతా!" అన్నాడు భయంభయంగా.

"మామూలు వేళట! ఒళ్ళు కొవ్వెక్కి చస్తున్నారు రేపట్నుంచీ కూలీలంతా తెల్లవారి ఏడుగంటలకు రావాలి! మళ్ళీ రాత్రి ఏడుగంటలదాకా పోవడానికి వీల్లేదనిచెప్పు!" అని రావుగారు గిర్రున వెనక్కు తిరిగాడు

ఇటిక ఆవనుంచి కాలి బాటన కొంతిదూరం నడచి రోడ్డుఎక్కి తూరపైపుకి రావుగారు నడుస్తున్నారు. వెనక భూమయ్య మౌనంగా నడుస్తున్నాడు.

రావుగారికి వళ్లంతా చిరాగ్గావుంది. మట్టి చెమటతో తడిచి చొక్కా ముడిగావుంది. చల్లటిగాలి ముఖానికి తగలగా రావుగారి ఆనాటి శ్రమదాన మహోత్సవ సంఘటనలన్నీ ఒక్కొక్కటే కళ్లముందు తిరగసాగాయి. శ్రమించి పనిచేయడంలో వున్న గౌరవం, ఆత్మతృప్తి రావుగారికి సరవరాన ఎక్కుతోంది!

''భూమయ్యా!" అన్నారు రావుగారు.

"అయ్యా!" అన్నాడు అణకువతో భూమయ్య.

"కళంలో పోయిపోతులు ఎక్కువయిపోతున్నారు భూమయ్యా!"

"అవునవును!"అని తల ఊగించాడు భూమయ్య. రావుగారి మాటలు అర్థం కానప్పుడు అవునని తలకాయ ఆడించడం భూమయ్యకు అలవాటు.

''ఎవంటే ఎవడికి గౌరవం వుంది చెప్పూ!''

"అవునండీ! ఎవడికి గౌరవముంది?" ప్రశ్నార్థకం గుర్తులా మొహం పెట్టాడు భూమయ్య.

"ఈ కూలీలు వున్నారే చూడూ! అంతా వర్లుదాచుకుని రకమే! మనిలోకి వచ్చిందగ్గర్నుంచీ పొద్దెప్పుడు వాలుతుందా, కూలీడబ్బులు ఎప్పుడు గుంజుకు పోదామా అన్న ఆలోచనతప్ప పనిమీద ధ్యాసేలేదుకదా వీళ్ళకు?" — రావుగారి పాదరక్షలు రోడ్డుమీద దుమ్ములేపుతున్నాయి. గాలివాటుకు ఆ దుమ్ము రావుగారి వెనక నడుస్తున్న భూమయ్య ముఖాన్ని తాకిపోతోంది.

"అవును! అవును! యీరోజుల్లో వళ్లొంచి పనిచేసే కూలీ దొరకడంలే! అందుకే గాదుటండీ! మనం యీ శ్రమదానోద్యమాన్ని నడపడం?" అంటూ భూమయ్య ముఖంమీదకు వస్తున్న దుమ్మును తప్పుకోవడానికి రావుగారికి ఒక పక్కగా నడవటానికి ప్రయత్నం చేశాడు.

"ఆఁ! అవును భూమయ్యా! యీ శ్రమదానోద్యమం బాగా ముందుకు పోతే యీ మాలోళ్ళందరికీ బుద్ధొస్తుందనుకుంటా!"

''బుద్ధి రాదుమరీ! ఇందాక మట్టిపల్లిక మోస్తున్న మిమ్మల్ని చూడాలనా డెవడకైనా బుద్ధొచ్చి తీరాలి! మనం ఆ వంతున ముక్కుమీద వేలేసుకుని నుంచున్నారంటే నమ్మండి!" అన్నాడు.

రావుగారి హృదయం డబుల్ ట్యూబులా ఉబుకసాగింది.

"అసలు లేదా అక్కడే వుంది భూమయ్యా! కూలీ డబ్బులకోసం పని చేసేవాడికీ, ఫలితం ఆశించకుండా పనిచేసేవాడికీ భేదం అదే! శ్రమదానం చేయడం అంటే ఆమనిషికి ఒక ఆశయమూ, త్యాగబుద్ధి ఎన్ని వుండాలి మరి! పొలాలాడబ్బుల కాసించి పని చేసేవాడికి శ్రమను త్

కథానిక

శ్రీవారి శ్రమదానం

"వాసిరెడ్డి" [జానియర్]

[గత సంచిక తరువాయి]

రావుగారు తన ఇల్లు సమీపించగానే "భూపయ్య ఇక సువ్వెళ్ళు! ఆఁ! చెప్పడం మరిచాను! రేపు ఉదయం ఒకసారి ఇటికవైపు వస్తగా వెళ్ళి చూడు! నెలరోజుల్నుంచీ ఏళ్ళకీలు ఇటికకూడా ఎత్తలేక పోయారు!" అన్నాడు.

"రేపట్నుంచీ మూలాళ్ళను వదలం మాద తన్ని పనిచేయించమా! ఈసారి ఇటుక పొయగానూ తీసుకపోయి తక్కువధరకు అమ్మాల్సిన పనిలేదు తేండి! ఇప్పట్నుంచీ ఇటుకంతా కేశాలయం కట్టడానికి సరిపోతాయండి! కడూలయిన డబ్బులో సగానికి పైగా మన ఇటికి భూతాళాలజమ! ఇంకేం!"

"సరే! సువ్వెళ్ళిరా!" చిరాగ్గా అంటూ రావుగారు ఇంట్లోకిదారి తీశారు.

"మరి! మరి! మీటింగుకు అయిన ఖర్చులా –"సాగదీశాడు భూపయ్య.

లోపలకి వెళ్తున్న రావుగారు వక్కున అరి వెనక్కుతిరిగి భూపయ్య మొహంలోకి చూశారు.

"ఆఁ! ఆఁ! అదేనండీ! పల్లెలో నుంచి కొంతమందిని రోజాకూలీమీద పిలిపించాలంగా!"

"రేపు చూద్దాంలే! ఇప్పుడే ఏం కొంపదర! అసలు నీకసమయమూ, నందర్భమూ తెలియకుండా పోతూంది!"అని గుడుసలాడుకూ అన్నాడు రావుగారు.

"ఇదేకాం కూలీఖర్చులో రాయకుంటారా!?"

"నీకస్సే చెప్పాలయ్యా! ఆమాత్రం తెలియదూ!?" అని విసుగుపిసా లోపలికి వెళ్ళాడు రావుగారు.

రావుగారు ఇంటికి చేరేసరికి ఎనిమిది గంటలయింది. కరంటాలో వున్న పడక కుర్చీలో జారగిలబడి – "జీవితమే! చిన్నోడా!?" అని కేక వేశారు. పొయ్యాకింద కందిగట్ట మంట పెడుతూన్న సుబ్బాయి పరుగెత్తుకు వచ్చాడు.

"నీళ్ళు తోడమంటారా!?" అడిగాడు చిన్నోడు.

"ఆమదం తీసా తీసుకు రాలా! సుతన్నా అంటుదువుగాని! ఏంచేస్తాం సరిఆరత్తి మంచాకొడుకుని దీనారి ఇంటి సాయల రాసీయ్ సుక్కాలు విరగ తంతా!" రావుగారికి మంగలి రత్తయ్యమీద కల్లమూలిన కోపం వచ్చింది.

— అసలు మంగలి పని చేసేవాడికి పొలంపనేమిటంటే? వాడికి ఆ రెండెకరాలూ మగాడు ఇవ్వడం తనకే బుద్ధి తక్కువ! వచ్చే ఏడు పొలం అంతా తాను స్వయంగా చేయించుకొంటాడు. లేకపోతే తన కొలుదారీ విల్లూ–లూ నొడవలూ తనపడగలవా! కేయకలిగినంతా తనే స్వయంగా చేయించుకోలేడు. మిగతా పనికి రానిచేసన్నా వుంటే భూదానంకేస్తే సరిపోతుంది! కిత్తికిత్తి వక్కుతుంది. కాలుజార్లు పీడా విరగపోతుంది. నిన్నటి శ్రమదానంలో తనది తెలిసింది; పని చేయడం ఎంత తేలికా? అలోచిస్తూ పీటమీద కూర్చున్న రావుగారు జీతగాడు ఆమదం తీసా తీసుకొని పక్కన నుంచొన్నదీ గమనించలేదు.

"దొరగారూ! నూనెకాయతెచ్చా" అన్నాడు జీతగాడు.

"ఊఁ తెస్తే చూస్తా నుంచుంటా వేంరా? అంటూ!" అన్నాడు.

సుబ్బాయి చేతినిండా ఆమదం తీసుకొని రావుగారి నెత్తిన రుద్దటం మొదలు పెట్టాడు. ఎంతసేపుద్దినా చాలనకుండా తాపీగా కూర్చున్నాడు యజమాని. సుబ్బాయికి కొంచెం సేపటికి చేతులు చచ్చుబడ్డాయి. పైగా వాడికి అలవాటులేని పనాయె.

"ఊ! గట్టిగా రుద్దరా గాడిదా!" కళ్ళమీదకు కారుతున్న నూనె తుడుచుకొంటూ అన్నాడు రావుగారు.

వంట్లో సత్తువంతా చేతుల్లోకి తెచ్చుకొని తన తపా అంటుకూ అన్నాడు సుబ్బాయి.

"ఆఁ! అహా వాఁ!" అంటూ కళ్ళు అరమూతలుచేసి కూర్చున్నాడు రావుగారు.

సుబ్బాయికి అరి చేతులమంట లెక్కుతున్నాయి. విపరీతంగా అలుపు వస్తూంది. కళ్ళనీరా చెమటలు పట్టి పోతోంది పక్రాడికి.

"ఊ! చాల్లే! మంచినూనె తీసుకొని వంటికి అద్దవచెయ్యరా!" అంటూ మెలు వంచి మోకాళ్ళమీదికి లాక్కున్నాడు రావుగారు.

యజమాని వంటికి సుబ్బాయి మంచినూనె అద్దడం చేయసాగాడు. పనివాడి చేతులకు యజమాని శరీరం చిన్నగున్న ఏనుగు పరిమాణాన తగులుతూంది.

చాదాపు ఆరడుగుల పొడుగు మనిషి; కండలు తిరిగిన శరీరం; అరటి స్థంభాల్లావున్న రావుగారి చేతుల మీదా, కాళ్ళమీద సుబ్బాయి నున్నని చేళ్ళు బలహీనంగా పాకకూడాన్నాయి.

"ముప్పూటా పెద్ద గిన్నెడు అన్నం తింటావే! పత్తు తగలేసేరా? ఊఁ! గట్టిగా రుద్దు! ఆ మూసంతా వంట్లో ఇగిలిపోవాలి! రుద్దు!" కదమాయించాడు యజమాని.

"చేతులు నొప్పెడుతున్నాయండీ!" అన్నాడు విక్కుముఖంపెడి చిన్నోడు.

"పుట్టాయిరా! పుట్టాయి! పూటకు సోలెడు చిత్యపన్నం తిన దానికి చేతులు నొప్పులా పుట్టకేం?"

"చంకలో కడ్డలేచిందండీ! నొప్పిగావుంది!" ఏడుపు గొంతుతో అన్నాడు చిన్నోడు.

"ఒరే! ఈ దొంగమాటలు ఎప్పట్నుంచి నేర్చుకున్నావ్‌రా! రోజూ కెగిసిన పనులోకురికిన పనికి ఇన్నాళ్ళ బళ్ళోగకుంటే పనుకుంటుందా! ఊఁ! మోకాళ్ళమీద మడేలమీదా గట్టిగా రుద్దు!" అన్నాడు రావుగారు.

కిక్కురు మనకుండా చేతినిండా నూనె పోసుకుని యజమాని మోకాళ్ళ మీద పత్తుత కొడ్డిరుద్దడం మొదలు పెట్టాడు సుబ్బాయి.

మోకాళ్ళు రుద్దించు కుంటూంటే రావుగారికి చక్కగా వుంది. దివ్యమైన వూహాలు మెదడులో అల్లీబిల్లి తిరగ సాగాయి—

ఆ రోజు తనుచేసిన శ్రమదానం ఈ కూలీ ముండాకొడుకులు ఎవరైనా చేయగలరా? తను ఎంతబాధపడినంగని మోకాళ్ళు బలవంతగా వంచి పట్టి వల్లికలు తలకెత్తుకొన్నాడు? ఎన్ని సార్లు పట్టి మోశాడు? ఆ మాటకొస్తే ఎక్కువపట్టి మోసింది నేనేమో? తన వయసులో ఆపని,అందులో అలవాటు లేని ఆ పట్టిపని ఎప్పుడు చేయగలుగుతాడు? తనకు పనిలో గౌరవమూ, ఆత్మ విశ్వాసమూ ఉండబట్టే అంతపని తను చేయగలిగాడు. అంతేగా కష్టపడబట్టే తనమోకాళ్ళు ఇంతగా పట్టుకుపోయాయి. పనుయానికి ఆ రత్తాయి దేమో ఎగగొట్టాడు. ఈ కుర్రసన్నాసేమో దుంపకే చేతులాడించడంతప్ప వంటికి అంటిట్టు దుద్దివీడకుండా పోతూన్నాడు–

చిన్నాడి ముఖమంతా చిరుచెమటలు కమ్మింది. నోరుతెరిచి గాలి పీలుస్తున్నాడు. చేతులు జారిపోతూన్నాయి. కళ్ళు మంగడంలేదు. దుద్దీ దుద్దీ అలసిపోయాడు. కళ్లు వైపుకు కిమ్మతున్నట్టయింది! తన చేతులు ఎక్కడవున్నాయో ఏంచేస్తున్నాయో వాడికతికి తెలియడం లేదు. యంత్రంలా తన చిన్న చేతుల్ని రావుగారి శరీరంమీద పైకి కిందికి ఆడిస్తున్నాడు—

"ఓరేయ్ సుబ్బా! సువ్వు కళ్ళు పట్టుటడం ఏడ్చినట్టేవుందిగాని ఇక ఆపుఁ. కాస్తచేళ్ళు లాగిపోయి కేడి నీళ్ళు బయటపెట్టు!" అని కాళ్ళు చాచి పొడాలు సుబ్బాయి ముందు పెట్టాడు రావుగారు.

రావుగారు స్నానానికి కూర్చున్నాడు. శ్రీమతి తల అంటుతూంటే సుబ్బాయి మింగడం రసం పోశాడు. తర్వాత సుబ్బాయే నీళ్ళు ఆరిచుద్దాడు. మూడు కాగుల నీడినీళ్ళు పోసుకొని రావుగారు స్నానం పూర్తిచేశారు.

రావుగారు భోజనంచేసి వచ్చేసరికి సుబ్బాయి కుక్కనేసి మంచందగ్గర నుంచినీళ్ళు, పొగాకుపట్టా, అగ్గిపెట్టే సిద్ధంగా వుంచాడు.

రావుగారు మంచంమీద కూర్చొని ప్రేవుసేసి చుట్ట వెలిగించారు.

చుట్ట పమ్ములాగి పొగ వదలుతూ, మధ్య మధ్య భాంద్రించి ఊపిస్తూ కూర్చున్న రావుగారికి పొలాలవున్న పెద్ద జీతగాడు గుర్తుకొచ్చాడు.

పెద్ద జీతగాడు ఉదయం అన్నం తినిపోయి తూరుప్పొలాల వాడు మిడి దగ్గర కాపలావున్నాడు. రేపో మాపో కాలవ కరుణకారని తెలిసి జీతగాడ్ని పొలానే రాత్రిళ్ళుకూడా వుండమని చెప్పాడు. వాడికి అన్నంపంపేసుకంటి ఇంతకరకూ తనకు జ్ఞాపకమే రాలేదు సుమా! వాడు ఇంకొంచం ఆలస్యమయితే వాడుమడి కదిలేది ఇంటికి వచ్చేసరం! చట్టి తిండిపోతు వెధవ! ఒక్కపూట తిండి తక్కువయితే వాడుండలేడు.

"ఒరే సుబ్బా! ఏంచేస్తున్నావురా? ఇట్టారా!?" అని బిగ్గరగా పిలిచారు రావుగారు.

కడిగి తెచ్చుకొంటూన్న గిన్నె చాపట్లోపెట్టి యజమానిదగ్గర కొచ్చి నిలబడ్డాడు సుబ్బాయి.

"ఏంటి దొరగారూ!?" అన్నాడు సుబ్బాయి.

"ఏంచేస్తున్నావ్‌రా!?" ఆప్యాయంగా అడిగాడు యజమాని.

"అన్నం తినబోతున్నానండీ!?" అన్నాడు సుబ్బాయి.

"తర్వాత తిందువుగానీ; కూచు వచ్చాలంపోయి పెదసుబ్బడికి అన్నం ఇచ్చిరా ముందు!"

చిన్నోడికి నోటమాట పెగల్లేదు! మౌనంగా నుంచున్నాడు.

"ఏంరా? మొద్దులాగుంచున్నావ్? పోయిబాడికి అన్నం ఇచ్చి...! మళ్లొచ్చి తిందువుగానిలే నువ్వు!" అని రావుగారు భార్యనుపిలిచి అన్నం మూటకట్టి ఇమ్మని చెప్పారు.

"ముందు నీడ్డి తినవే నుండీ! చిన్న పన్నాని పాపం! తర్వాత తీసుకు వెళ్తాడులే వాడికి అన్నం! పెద్దాడికి వాడికేం తొరకూ!?" చిన్న జీతగాడ్ని మెచ్చుకొంటూ అన్నది రావుగారి భార్య.

"మరే చెప్పావుగదా! నీమాత్రం పాక తెలియడంటావా? నీదు అన్నం తినిపోయేలోపల వాడికక్కడక్కడ కాలే పత్తాడు! వాడు మడిదగ్గర నుంచి లేచిపోతే కాలవకనిళ్ళొచ్చేలోపల్లో ఇంకే మయినా వుందా? మూడుఅన్నం మూటకట్టియ్ వాడికి!" అని చుట్ట అవతల పారేసి దోవకాయ పెంపెడుపిల్లు కటకట కొరుకుతూ రావుగారు రావుగారు భార్య అన్నంమూట తెచ్చి సుబ్బాయి చేతికిచ్చింది. మూట భుజాన వేసుకొని సుబ్బాయి దీనంగా యజమానివేపు చూశాడు.

"చిన్నోడా! ఇంకెంతకూరా ఆలస్యం? అడ్డదారిన వెళ్లకపోతే అరగంటకూడా పట్టదు! ఎంతగూరింగా మన తూరుప్పొలం! ఊ! వస్తూన్నా పోయిరా!"

సుబ్బాయి తటపటాయిస్తూ కిమడలేదంచూసి మళ్లీ అన్నాడు రావుగారు—

"ఇదిగో! ఏమేవ్! సుబ్బాయి పొలంనుంచి రాగానే యిబ్బాళ్ళ పెదగేసి అన్నంపెట్టూ!"

'పెదసు అన్నం' మాట వినగానే సుబ్బాయికి కొత్త ఉత్సాహం వచ్చింది. రోజూ సాయంకాలం పులిమడ్డగ కాగేవాడి జిహ్వకు తియ్యటి పెదసు కాలూకు రుచులు మదురాసు భూతాలు కలుగకేశాయి. ఉన్న పొటుమ సుబ్బాయి అన్నంమూట భుజాన వేసుకొని పరుగుకు లంకించుకొన్నాడు.

అలా ఉత్సాహంతో పరుగెత్తి పోతూన్న చిన జీతగాణ్ని చూసి రావుగారు సంతృప్తిపడ్డారు. వారి పెదవులపై కదిలిన మందహాసం మీసాలమధ్య చిక్కుకొని బయటికి రాలేక పోయింది.

చిన్నోడు రేచులా, తాచులా పరుగెడుతున్నాడు. కాళ్ళు భూమ్మీద అసి ఆనకుండా లేచిపడుతున్నాయి. యజమాని ఇల్లూ–గ్రామం చావడీ–శిథిల కేశాలయం – త్రి వారు శ్రమదానం చేసిన చరిత్రాత్మక స్థలమూ, యజమాని ఇటిక ఆమాంతంగా దాటిపోయాయి.

— సుబ్బాయి ఊరుదాటి, పోలిమేరదాటి–రోడ్డు దిగి కాలిబాటన పరుగులు తీస్తున్నాడు—

సుబాయ్యికి బాల్యం పీడీపీడని వయస్సూ, తెలిసీ తెలియని ఊహలూ, చాలీ చాలని తిండీ, ఉన్నా లేని ఆప్యాయతా–పొలంపన్నెండేళ్ళసుబ్బాయి అన్నంమూట భుజాన వేసుకొని కాలే కడుపుతో ఒంటరిగా రాత్రిపూట చిక్కు చిక్కుమంటూ వెట్టుచాటీ పుట్టుచాటీ గట్టుమాకీ, చేలకు అడ్డుపడి ఉరకలుతీస్తున్నాడు.–వాడి గుండెల్లో భయం చిటుకు చిటుకు మంటోంది పాడు పరుగెత్తడానికి కారణం పరగ భయమే! ఊళ్ళోనుంచి దూరంగా కుక్కలు మొరుగు వినపడుతోంది పొలాలమీదనుంచి కుక్కల ఏడుపులు వినపడినప్పుడల్లా చిన్నోడికి గుండెలు అదిరిపోతున్నాయి

ఏటిగాలి రయిన విసురు విసరి వీస్తోంది. నీటిమబ్బు–చంద్రుడ్ని తరిమి తరిమి కొట్టున్నాయి. చీటి ముసుగుతో వుండివుండి వెన్నెలను కప్పివేస్తోన్నాయి. చీటి వెనుకకు దోబూచులాటలో గచ్చపొదల కీచు శబ్దంలో, హోరుగాలిలో వేగం – కరకరగా పరుగులు తీస్తోన్న చిన్నోడి హృదయంలో వింతవింతయిన విసనం ఎగై బుసలు కొట్టగా, ఏవేవో ఎన్నెన్నో భ్రమలు రాబందుల రక్కల సవ్వడిలా వాడి బుర్రలో కదిలి చేచి పడుతోన్నాయి.

"అమ్మోవ్!" బిగ్గరగా వెర్రిగా అరచి తక్కిన నిలువడి పోయాడు సుబ్బాయి.

కళ్ళు రెండు చేతులతో గట్టిగా మూసుకు నిలబడ్డాడు! కాళ్ళు గజగజా వణుకుతున్నాయి. పాదాలకు భూమ్మీద పట్టుతప్పి పోతున్నట్టు వుంది!

చిన్నాడి చెవులు చిన్నోణ్ణి మూసుకేశాయి. వాడికళ్ళు వాణ్ణి మూసుకేశాయి. వాడిమ్మల్ల వాణ్ణి మూసుకేశారు.

కళ్ళు చెదిరాయి—

బింత స్వరూపం! భయంకర ఆకారం! వాడిచెట్టంత పెద్దది!

చెవులు ధ్రమించాయి.

కలకలశబ్దం!గాజులశబ్దం!! బంబాడీ గాజుల శబ్దం!!! పెద్దగాలవ కట్టకు అల్లంతదూరంలో ఒకరాతి చెట్టూ, రాతిచెట్టుకింద ఒక సమాధి — ఆ సమాధిలోనుంచీ — ఆ ఆకారం ఆ శబ్దమూ—సుబ్బాయ తేత మనస్సులో హస్తవరపోయిన గాథ.

* * *

అది చిన సుబ్బాయికి పెద సుబ్బాయి చెప్పిన కథ —

ఒకరోజు రాత్రి చిన సుబ్బాయి పెదసుబ్బాయి శ్రీవారి గొడ్డలిచాటిలో పడుకొన్నాడు. రోజూ మామూలుగా చెప్పవల్సిన పెదసుబ్బాయి పేదరాసి పెద్దమ్మా, రాజాకుమారుడూ, మంత్రి కుమారుడూ కిత చెప్తుంటే 'ఊ' కొట్టున్న చిన సుబ్బాయి ఉండీ ఉండీ అన్నాడుగదా — "ఓరే పెద సుబ్బా! పెదసుబ్బా! సువ్వెప్పుడైనా దయ్యాన్ని చూశావంటరా!?"

"ఓ! సూశాశామరి సూశాశా! సూట్టంసూట్టం బంబాడి దయ్యాన్ని సూశాశ్రా సిన్నోడా!" అన్నాడు పెదసుబ్బాయి.

"ఏదసూశావ్? ఎప్పుడు సూశావ్? ఏందా కథ మీసూ?" అన్నాడు చిన సుబ్బాయి.

"శాలపట్టుందిసూశావా? అడొ రాయి పెట్టుంది సూశావా? ఆచెట్టు కిందో సమాధుంది సూశావా? అదుగల్ల దాసమాదిలో వుండి రా బంబాడి దెయ్యం! "అన్నాడు పెద సుబ్బాయి.

"నిజంగారా?" ఇంతింత కళ్ళు చేసుకొని అడిగాడు చిన్నోడు.

"నిజమేంటిరానుజ? మనూళ్ళోటికి సుజమైతేనూ?" అన్నాడు పెద్దోడు.

"ఆ దెయ్యం ఆడెందుకుండీ? ఏందిసుంకి?" అన్నాడు చిన్నోడు పెద్దోడికి దగ్గరగా జరుగుతూ.

బీడి ముట్టించి, పెద్దోడు చెప్పడం మొదలు పెట్టాడు.

"ఇది మా తాత నాకు చెప్పాడు అప్పుడు నేనూ నీ అంతే వుండేవాన్నంటగా! అప్పుడు చెప్పాడా మాతాత నాకు దీని కిత! మన యజమానయ్య తాత మా తాతకు కూడా ఎరకంట! అప్పుడు మా తాత ఆయనకంటే కూడా పసిన్నోడంటలే! మన యజమాని తాత ఎరకయ్య మా గొప్ప పెద్దమని సంట! అప్పుడు ఎరకయ్యకు మా తాతకు మల్లేనే పెద్ద పొలం లేదంట! ఇప్పుడు మన ఆసామి పొలాలన్నీ సోట పెద్ద సీట్టడవుండే దంటారా! ఎరకయ్యొకా అడవిలో పుల్లా పుసుమా కొట్టుకుని బతుకుతూ, దేవాడ టగా మా తాతోళ్ళతో మల్లేనే!" పెద సుబ్బాయి బీడి దమ్ము పట్టడానికి ఆగాడు

చిన సుబ్బాయి "ఊ" కొట్టూ వింటున్నాడు

"ఇట్టాంటి దగా ఓ రోజున ఊళ్లోకి బంబాడి తండా వచ్చిందిరా! ఆళ్ళు పాలిమేళ్లో గుడిసె లేసుకొని ఉండారు. రోజూ ఆళ్ళదగ్గరికి కాలోస్తే ఎరకయ్య తండా బంబాడోళ్ళతో సల్కాంపేసుకొన్నాడ్రా! ఓ రోజున అలసు దల తోసుకొని అణ్ణగారి బంబాడోళ్లు ఎల్లగానే పెద్దగా లొల్లొచ్చింది, గుడెల దగ్గర ఒకిముసల్దాన్ని కాలుపెట్టి ఆడాళ్లు మగళ్లు అంతా పరిగిన ఎల్లి పోయారు ముసిద్దోళ్ళకాటీ గుడిళ్ళలో కూకుండి! భయం భయంగానూ ఇపరస్తూనా ముసిద్ది గుడెలో ఓపూల గొయ్యిమీద కూకుంది. తండాపోళ్ళు, ఆళ్ళదగ్గర్నున్న వరాలన్నీ గుడెల్లో ఏసికట్టి, పంచులన్నీ గుడిసె గొయ్యిమీద పాతిపెట్టారంటా ఓ రికి తెలపకుండానూ. ఆ గొయ్యిమీద ముసిద్ది కూకుని కాలాలా గుర్తుదన్నమాట! ఇగ ఇట్టాండగా ఏన్నాటి సంగ్యాదో సర్రున ఎరకయ్య మనసు కూకున్న కదిలి కొన్నాడు బంబాడోళ్ళతో సల్కాం పేస్తుకున్నట్టుసేసి ఆళ్ళు దల్సు కొన్నంటు పసిగట్టేశాడ్రా ఎరకయ్య! ఎట్టా కనిపెట్టేశాడోగాని!

"రాకుటం రాకుటం ఎరకయ్య మనుసల్మ మీనకుమారి, దానిగొంతు పిసికి కుంపేశాడు. సంకేసి, మనద్దాన్ని పక్కాకులాగి గొయ్యి తీసి ఆడంన్న వరాలసంచులన్నీ తీసుకొన్నాడు! పోతూపోతూ ఎరకయ్య మనుసల్మను ఆ గోతిలోకేతోసి పైన కుట్టేసిప్పి ఎల్లిపాయాడంట!"

"ఆళ్లోళ్ళు వచ్చేదాకా మనుసల్మ ఆ గోతిలోనే కూకుందా!" అన్నాడు చిన్నోడు.

"ఇంకేడ మనుసల్మ రా సచ్చి కూకుంటేను! గాలోన ఎలుకంగానే లంబాడోళ్లు వచ్చి నూసుకుందురు గందా వరాల సంచీలన్నీ మాయమయి పోయినై. సంచీలున్న చోట్లో మనుసల్మ పీనుగ కూకొని ఉంది! దబ్బుసంచులు తీసుకొని ఎరకయ్య పరారి అయిపోయాడు లంబాడోళ్ళు గోడు గోడున ఏడుస్తూ ఊరోడలిపెట్టి ఎల్లిపోయారు. లంబాడి తండా ఎల్లిపోయిన కొంతకాలానికి ఎరకయ్య ఊళ్ళోకి తిరిగొచ్చాడు పెద్ద ఇల్లుకట్టి, నూతులానిన కుట్టుబూ పిట్టడవి సొంతం సేసుకొని ఏడిపేశాడు ఎరకయ్య మాంజా ఎరకయ్య అయి పోయాడంటకే! ఇప్పుడు మన ఆసామి వుటూన్న ఇల్లూ, ఆ గిబూ మీ అంతా ఆళ్ళితాత ఎరకయ్య ఎంపాయించింకే సంటగా సిన్నోడా!"

"మరి లంబాడీ దెయ్యమెటా!" చిన సుబ్బాయిమధ్యలో అందుకొని అన్నాడు.

"ఉంద్రా! తొందరపడతావేం సెప్పకూన్నాగా! ఎరకయ్యపాకేసిన మనిద్ది లంబాడి దెయ్యం అయి ఎరకయ్య పెళ్ళాన్నీ, ఊళ్ళోవాళ్ళను పట్టుకొని ఏడిపించటం మొదలు పెట్టింది. ఆ కంకులు ఎరకయ్య అదిపోయి మంత్రగాళ్ళను పిలిపించి లంబాడి దెయ్యాన్ని పీపాలో కి ఎక్కించి రాతిచెట్టుకింద భూస్థాపితం చేయించాడంట. ఎందుకైనా మంచి పని ఎరకయ్య ఆ రాతిచెట్టుకింద సమాధి కట్టించి ఏటేటా లంబాడి దెయ్యానికి పూజలు చేయించాడని మా తాత సెప్పాడురా! ఎంతసేపిశాదాని పీక దరగా దెయ్యం అప్పుడప్పుడు గాలిచెట్టుకింద సమాధి మీద లేచి నుంచొని నిండులేస్తా వుంటాడంటరా!"

పెదసుబ్బాయి బీడిపక్క అవతల పారేసి, చెప్పసాగాడు—

"నిజడొర రోజున కాన పొద్దు పోయి తూరుప్పొలాలనుంచి తిరిగి వత్తావుంటే కాలకట్ట పక్కన రాతి చెట్టుకింద– అబ్బో ఏంసెప్పేదిరా! కాడిపమాణాన లంబాడి దెయ్యాంజట్లు ఇరపోసుకొని గలగలా– గలగలా–"

కిష్టన రేకిక తత్తరపోయి చిన సుబ్బాయి పెదసుబ్బాయిని వాటేసుకొన్నాడు.

"మీ కాయాలకందరా! దడుసుకొన్నాడేంది? ధైర్యంగా నుంచొని లంబాడి దెయ్యాన్ని సుట్టుడికి అతీ పనులు తీస్తదిరా చిన్నోడా!" అని చిన్నోడి పీకపట్టి చెప్పాడు పెద్ద జీతగాడు

కాని చిన సుబ్బాయి కళ్ళయిందు లంబాడీదెయ్యం కదులుతూన్నట్టుగానే వుంది. కళ్ళు గట్టిగా మూసుకొని పెద్దోడిపక్కలో ఆనుకొని పడుకొన్నాడు.

* * *

చిన సుబ్బాయి గట్టిగా కళ్లు నిలువుకొని చూశాడు మూసిన కాలకట్ట కట్టమీద తుమ్మచెట్లూ–కట్టపోపక్కన చీకట్లో తలలు విరిబోసుకొని గాలి ఎట్టూ – చెట్టుకి దమ్ము కుదుపుతూ కనపడుతోన్న సమాధి—

చిన్నోడికి కాళ్ళు భూమిలో పాతుకుపోయినట్టుగా వుంది. బలవంతగా కాళ్ళు కదిలించాడు. కెల్లగా కాలవేసి పడుకున్నాడు.

—కడు ధైర్యంగా వుండాలి. ధైర్యంగా వున్నోళ్ళని దెయ్యం ఏమీ చేయలేదట! తలకాలు కనపడితే నిప్పు పుగుపెడుతాడు దాన్ని సిగరెట్టు చేతులో పెట్టకుంటే ఒరి! దాని తిక్కుతీరుపు సుడి–చిన్నోడు తిరుగు అతి ధైర్యం చెప్పుకొచ్చాడు గా పట్టుంచి ఇష్టాతి కష్టలేకో భయాన్ని తెరలు తెరలు చిన్నోడి గుండెల్లో విసురుతున్నాయి.

తను పడుగెత్తలేడు! పడుగెత్తితే దయ్యం తను భయపడి పారిపోతున్నాడనుకొని వెంటపడుతుంది–అలా ఆలోచిస్తే వెనక్కు తిరిగి చూసుకొన్నాడు చిన్నాడు. ఒక్కొక్క అడుగేమోపుకు వేస్తోన్నాడు. భుజం మీద అన్నంమూట బరువు.. తనులా కూంది మనసులో గుబులా భయమూ గూడుకట్టుకుంటూంది. పైకి ధీరంగా కొమ్ము విరుచుకొని నడుస్తోన్నాడు. ఉపాయంగా, సరదాగా, ధైర్యంగా కూనాధి కూనిడిలా, వీరాధివీరుడులా ఉండాలికను సన్నగా కూనిరాగాలు తీయడం మొదలు పెట్టాడు. లోపల భయం పెరుగుతూంటే చిన్నోడి గొంతు పెద్దదవుతూంది గొంతు విప్పి పాడసాగాడు.

"గా సుడిగోళ్ళింద నల్లతుమ్మ
కట్టకింద–
నల్లతుమ్మ చెట్టుకింద–
కాసుడేసుకున్నాడే బుల్లే! కాసుడు
చేసుకున్నాడె బుల్లే"

(మిగతా 6 వ పేజీలో)

సహకార వ్యవసాయాభివృద్ధి

(శివపేజీ తరువాయి)

వారికి అదనపు ప్రతిఫలం ఇస్తారు.

సహకార సంఘ వ్యవహారాలన్నీ ప్రజాతంత్ర పద్ధతులలో జరిగించబడతాయి. సహకార క్షేత్రవ్యవహారాలన్నింటిలోనూ సర్వసభ్యసమావేశాలనిదే సర్వాధికారమూను. సర్వసభ్య సమావేశాలమధ్య కాలంలో జరిగే ఎన్నుకొన్న మేనేజింగ్ బోర్డు వ్యవహారాలు నిర్వహణ సాగిస్తుంది. ఈబోర్డులో అయిదారుగురు సభ్యులుంటారు. రాజీనామాలు ఎన్నికలు జరుగుతాయి. ఇవిగాక ప్రతి సహకార సంఘానికి కంట్రోలింగ్ కౌన్సిల్ అంటూ వుంటుంది. అది సర్వసభ్య సభకే సమాధానం చెప్పుకోవలసి వుంటుంది.

సహకార క్షేత్రాలప్రాశస్త్యం

ఇవి ప్రారంభమైన కొత్తలోనే చిన్న చిన్న కమతాలన్న అనేక విధాలుగా ఇవి మెరుగుగా వున్నాయని స్పష్టమయింది. ప్రతి ఏటా కొత్తకొత్త వాస్తువచ్చి చేరుతుంది. వేరు వేరుగా వున్న కమతాలు పండాయిబాడా పరిమితి ప్రకారంగా హెక్టారుకు (రమారమి 2½ ఎకరాలు) 6170 కిలోగ్రాములు (కిలోగ్రాము అంటే రాయంపాలు పౌనూ) బండిన భూమి నున్నాయి. 6008 కిలోగ్రాముల ఎత్తి, 2,48,260 కిలోగ్రాముల టామాటాలు, 53,700 కిలోగ్రాముల గ్రామఫోన్లు పండించారు.

ఈ విధంగా హెచ్చు బండడం వలన సభ్యుల ఆదాయాలు పెరిగాయి 1954 లో కన్న 55 లో పనిరోజూ కిచ్చిన మొత్తం మీద ఏ భయిలు ఎక్కువగా వుంది. స్టాలిన్ జిల్లాలో మొదటి మూడు హెచ్చింది. లెనిన్ జిల్లాలోని కృష్ణా గ్రామంలోని సంఘ సభ్యులకు పని రోజుకు ధనరూపంలో సైకిళ్ళు, వస్త్ర రూపంలో సైకిళ్ళు 31 శాతాలు ఇచ్చారు. లెనిన్ అంటే రమారమి 11 అణాలు. జ్ఞానోత్రాస్ గ్రామంలో 28 శాతాలు అయ్యాయి. బషరల్ తోమెనో జిల్లా వెర్నో ఓబోవో గ్రామంలో ఇల్యా మొగిలేవ్ అనే సభ్యుడూ, ఆయన కుటుంబమూ చేసిన పనికి 19955 రూ 9965 కి. గ్రా. జొన్నలు, 700 కి. గ్రా. గోధుమలు 124 కి. గ్రా. వనస్పతి నూనె, 40 కి. గ్రా. పూలూ తదితరాలూ, 10,000 లెనాల ధనమూ మిగిలింది.

సహకార సభ్యుల జీవనస్థాయీ, విద్యాస్థాయీ క్రమంగా వృద్ధిపొందుతూంది. అనేక గ్రామాల తూరుపు రేఖలేమారిపోయాయి యుద్ధానంతరం సహకారాన్ని తప్పుకున్న 260 మందిలో 258 మంది స్వంతఇళ్ళు కొత్తగా కట్టుకొన్నారు.

బల్గేరియాలోని సహకారక్షేత్రాలు సభ్యుల జీవనస్థాయి పెరగడానికి గట్టి దోహదం ఇస్తున్నాయి.

సుంచోంగ్ డైరీ

(శివపేజీ తరువాయి)

దక్షిణ కొరియా బలాలు ఉత్తర కొరియాలోకి కొద్దిమైళ్లు చొచ్చుకుపోగలిగాయి. కాని ఉత్తర కొరియా సరిహద్దు రక్షణ బలాలు ఎదురు దెబ్బ ఆరంభించేసరికి దాడి తీవ్రత చప్పుడిపోయింది. ట్రెంచ్ విధానంలో చావు దెబ్బ కొట్టటానికి మామూలు దక్షిణ కొరియా బలాలు వాపసుపట్టాయి. తత్ఫలితంగా వాళ్ళు ఫిరంగుల బలాలు ముందుకువచ్చాయి. తమాస్యమేగాక ముచింగ ఉత్తర కొరియా దళాల యుద్ధపన్నాహంతో వస్తూ వస్తూనే తలపడ్డాయి. ఆకస్మికంగా యుద్ధం ప్రారంభించి దెబ్బతీయటంలో కమ్యూనిస్టులు లాభం యాజస్తూ త్వరలోకి తుడిచి పెట్టుకుపోయింది. శత్రువుల దెబ్బకు తట్టుకోలేక తమ బలాలను ప్రతిఘటనకు సంకేతం అవసరం చిక్కింది మూడు Kంటలు జరిగేసరికల్లా దక్షిణ కొరియన్ బలాలు పురోగమనం నిలిచిపోయి, కొన్ని రంగాలలో తిరోగమనం కూడా ఆరంభమయింది. శత్రువుల క్రమంగా తమ ఒత్తిడి హెచ్చించి దెబ్బ దెబ్బకు దెబ్బలు కొట్టటానికి మానుగా దక్షిణ కొరియా బలాలు వాపసుపట్టాయి. తత్ఫలితంగా వాళ్ళు ఫిరంగుల బలాలు ముందుకువచ్చాయి. తమాస్యమేగాక ముచింగ ఉత్తర కొరియా దళాల యుద్ధపన్నాహంతో వస్తూ వస్తూనే తలపడ్డాయి. ఆకస్మికంగా యుద్ధం ప్రారంభించి దెబ్బతీయటంలో కమ్యూనిస్టులు లాభం యాజస్తూ త్వరలోకి తుడిచి పెట్టుకుపోయింది. శత్రువుల దెబ్బకు తట్టుకోలేక తమ బలాలను ప్రతిఘటనకు సంకేతం అవసరం చిక్కింది మూడు Kంటలు జరిగేసరికల్లా దక్షిణ కొరియన్ బలాలు పురోగమనం నిలిచిపోయి, కొన్ని రంగాలలో తిరోగమనం కూడా ఆరంభమయింది. శత్రువుల క్రమంగా తమ ఒత్తిడి హెచ్చించి దెబ్బ దెబ్బకు దెబ్బలు కొట్టటానికి మానుగా దక్షిణ కొరియా బలాలు వాపసుపట్టాయి. తత్ఫలితంగా వాళ్ళు ఫిరంగుల బలాలు ముందుకువచ్చాయి. తమాస్యమేగాక ముచింగ ఉత్తర కొరియా దళాల యుద్ధపన్నాహంతో వస్తూ వస్తూనే తలపడ్డాయి. ఆకస్మికంగా యుద్ధం ప్రారంభించి దెబ్బతీయటంలో కమ్యూనిస్టులు లాభం యాజస్తూ త్వరలోకి తుడిచి పెట్టుకుపోయింది. శత్రువుల దెబ్బకు తట్టుకోలేక తమ బలాలను ప్రతిఘటనకు సంకేతం అవసరం చిక్కింది మూడు Kంటలు జరిగేసరికల్లా దక్షిణ కొరియన్ బలాలు పురోగమనం నిలిచిపోయి, కొన్ని రంగాలలో తిరోగమనం కూడా ఆరంభమయింది. శత్రువుల క్రమంగా తమ ఒత్తిడి హెచ్

చిన్నారిలోకం

గొర్రెపిల్ల

"అడ్డు మిల్లి"

పూర్వ మొకప్పుడు ఒక చిన్న గొర్రెపిల్ల ఉండేది. అది, నాజూకైన తెల్ల చిన్న కాళ్లతో ఎగురుతూ, గెంతుతూ తిరుగుతూ ఉండేది. ఆట బంగారు దానికి మహా యిష్టం!

ఒకరోజున ఒక నక్క ఈ గొర్రెపిల్లను చూసింది.

"గొర్రెపిల్లా! గొర్రెపిల్లా! నిన్ను తినేస్తా!" అన్నది భయంకరంగా చూస్తూ నక్క. కాని, గొర్రెపిల్ల మాత్రం హుషారుగా కుప్పెంతులు వేస్తూనే అన్నది. "నేనిప్పుడు బలవంతోనున్నాను; బాగా బలిసిన తరువాత అట్లాగే తిందువుగాన్లే". ఇదిచ్చాయిమే తమకొన్నది నక్క. గొర్రెపిల్లను కొనివెళ్లింది నక్క.

గొర్రెపిల్ల కొంతదూరం వెళ్లిన తరువాత ఒక రాబందెదురయింది. అది చాలా ఆకలితో ఉంది. క్రూరంగా చూస్తూ గొర్రెపిల్ల కనుపడగా మంచింది. గొర్రెపిల్లా! గొర్రెపిల్లా! తిన్నుతినేస్తా!" అన్నది. "నేనిప్పుడు బలవంతోనున్నాను; బాగా బలిసిన తరువాత అట్లాగే తిందువుగాన్లే!" అన్నది గొర్రెపిల్ల ఆకలుతోన్న నక్క. గొర్రెపిల్లను కొనివెళ్లింది నక్క.

గొర్రెపిల్ల కొంతదూరం వెళ్లిన తరువాత ఒక రాబందెదురయింది. అది చాలా ఆకలితో ఉంది. క్రూరంగా చూస్తూ గొర్రెపిల్ల కనుపడగా మంచింది. గొర్రెపిల్లా! గొర్రెపిల్లా! తిన్నుతినేస్తా!" అన్నది. "నేనిప్పుడు బలవంతోనున్నాను; బాగా బలిసిన తరువాత అట్లాగే తిందువుగాన్లే". ఇదిచ్చాయిమే తమకొన్నది